# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

జనం రిపోర్టర్ జన శ్రేయస్సే మా బాధ్యత

సంపుటి : 01 సంచిక : 128 ఎడిటర్ : మార్పు సాయికుమార్ పేజీలు : 8, వెల రూ. 5, మంగళవారం - 20 - ఆగస్టు - 2024

Publisher from Srikakulam: circulated at vijayanagaram Visakhapatnam East Godavari West Godavari Krishna gunturu Prakasam Kurnool Nellore Chittoor Kadapa ananthapuram Hyderabad



విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక


ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారీగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948


## ఫైబర్ నెట్ మాజీ ఎండీపై సస్పెన్షన్ వేటు



మధుసూదన్ రెడ్డిని సస్పెండ్ చేస్తూ సోమవారం నాడు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

800 కోట్ల మేర అవినీతి జరిగిందని ఏపీ సర్కార్‌కు ఫిర్యాదులు వెల్లువెత్తాయి.

## ఈఎస్ఐ హాస్పిటల్ వ్యవస్థని వైసీపీ భ్రష్టు పట్టించింది



విజయవాడ: ఈఎస్ఐ హాస్పిటల్ వ్యవస్థని గత ఐదేళ్లలో వైసీపీ భ్రష్టు పట్టించిందని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆరోపించారు. ఈఎస్ఐ హాస్పిటల్ ప్రాంగణంలో ఉన్న 100పడకల హాస్పిటల్ భవనాన్ని, ల్యాబ్స్, డయోగ్నస్టిక్, సెంటర్లని మంత్రి వాసంశెట్టి సుభాష్ సోమవారం నాడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌రావు పాల్గొన్నారు. మిగతా..2లో


## లేడీ ధోని.. సిక్సర్‌తో టీమ్‌ను ఛాంపియన్‌గా మార్చిన దీప్తి




ప్రస్తుతం భారత మహిళా క్రికెటర్ దీప్తిశర్మ వార్తల్లో నిలిచింది. ఇటీవల కాలంలో ధోని, కోహ్లీ, రోహిత్ శర్మల గురించి అందరికీ తెలుసు.. చివరి ఓవర్‌లో సిక్స్ కొట్టి 2011 ప్రపంచకప్ ఫైనల్‌లో ధోనిమ కొట్టిన సిక్స్‌ను గుర్తుచేసింది. మ్యాచ్‌లో దీప్తి శర్మ 16 బంతుల్లో 16 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచింది.

## రిక్లెయిమ్ ది నైట్ పేరిట కోల్‌కతా వీధుల్లో మహిళల నిరసనలు

రాష్ట్ర వ్యాప్తంగా వందలాది మంది మహిళలు నిరసన చేపట్టారు. ముంబయిల్లోనూ విద్యార్థులు నిరసనలు కొనసాగుతన్నాయి. ముఖ్యమంత్రి మమతా బెనర్జీ యత్నిస్తున్నారని బాధితురాలి తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు



వివరాలు 2లో..

కోల్‌కతా ట్రైనీ విద్యార్థిని హత్య కేసులో ఆందోళనలు ఉధృత మయ్యాయి. రిక్లెయిమ్ ది నైట్ ఉద్యమంలో భాగంగా ఆదివారం రాత్రి కోల్‌కతాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా మిగతా..2లో

## ప్రతి అన్నకు, తమ్ముడికి రాఖీ శుభాకాంక్షలు

ప్రతి అన్నకు, తమ్ముడికి రాఖీ శుభాకాంక్షలు



వివరాలు 2లో..

- రాఖీ పండుగను పురస్కరించుకుని సోదరులకు ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.
- రాష్ట్రంలోని ఆడపడుచులకు ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు.
- "దేవుడు మిమ్మల్ని చల్లగా చూడాలని నా ప్రార్ధన" అంటూ వైఎస్ షర్మిల మిగతా..2లో

## ప్రాజెక్టులపై చంద్రబాబు నిర్లక్ష్యం.. వైఎస్ జగన్ మండిపాటు

- చంద్రబాబు నేతృత్వంలోని ప్రభుత్వం శ్రద్ధ చూపడం లేదని విమర్శించారు.
- ప్రాజెక్టులో రెండు టన్నెల్స్‌ను వైయస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలోనే పూర్తి చేశామని తెలిపారు,
- సీజన్‌లోనే దానికి కావాల్సిన సుమారు రూ.1200 కోట్లు చెల్లిస్తే, ప్రాజెక్టులో వెంటనే నీరు నిల్వ చేయవచ్చని
- 'గతంలోనూ, 2014-19 మధ్య కూడా సాగునీటి ప్రాజెక్టుల విషయంలో చంద్రబాబు వైఖరి వల్ల రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది.

తాడేపల్లి: ప్రాజెక్టుల మీద సీఎం చంద్రబాబు నిర్లక్ష్యంపై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు. కరవుతో అల్లాడే ప్రకాశం జిల్లాకు జీవనాడి అయిన వెలిగొండ ప్రాజెక్టు ఫలాలను అందించడంపై సీఎం చంద్రబాబు నేతృత్వంలోని ప్రభుత్వం శ్రద్ధ చూపడం లేదని విమర్శించారు. ఈ ప్రాజెక్టులో రెండు టన్నెల్స్‌ను వైయస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలోనే పూర్తి చేశామని తెలిపారు, కోవిడ్ మహమ్మారి సహా ఎదురైన ఎన్నో సాంకేతిక అవరోధాలను అధిగమించి జనవరి 2021లో టన్నెల్-1, జనవరి 2024లో టన్నెల్-2 నిర్మాణాన్ని విజయవంతంగా పూర్తి చేసి జాతికి అంకితం చేశామని చెప్పారు. తద్వారా 2005లో ప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రారంభించిన దివంగత మహానేత వైఎస్సార్ కలలను సాకారం చేశామని జగన్ పేర్కొన్నారు. ఇంకా ఆర్ అండ్ ఆర్ (రీహ్యాబిలిటేషన్ అండ్ రీసెటిల్‌మెంట్) పూర్తి చేయాల్సిన అవసరం ఉందని, ఈ సీజన్‌లోనే దానికి కావాల్సిన సుమారు రూ.1200 కోట్లు చెల్లిస్తే, ప్రాజెక్టులో వెంటనే నీరు నిల్వ చేయవచ్చని తెలిపారు. ఆర్ అండ్ ఆర్ కోసం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో అన్ని రకాల ప్రణాళికలు సిద్ధం చేశాము కానీ చంద్రబాబు ప్రభుత్వం వచ్చి 3 నెలలు అవుతున్నా ఆర్ అండ్ ఆర్‌పై


వివరాలు 2లో..

## బంగారు పతకం 750 కిలోల లడ్డూలు




తలపాగాతోపాటు ఆమెకు కత్తి ఇచ్చి ఘనంగా సన్మానించిన గ్రామస్థులు..

ఒలింపిక్స్ రెజ్లింగ్ 50 కిలోల విభాగంలో ఫైనల్ చేరిన వినేశ్..

పారిస్ ఒలింపిక్స్‌లో ఆమెకు సహకరించిన వారినే ఆ సందర్భంగా ప్రస్తావించినట్టు చెప్పాడు.

న్యూఢిల్లీ: పారిస్ నుంచి తిరిగి వచ్చిన రెజ్లర్ వినేశ్ ఫొగట్‌కు ఆమె స్వగ్రామంలో అపూర్వ స్వాగతం లభించింది. ఢిల్లీ విమాశ్రయం నుంచి హరియాణాలోని ఆమె సొంతూరు బలాలీకి చేరుకోవడానికి మిగతా..2లో


## కలుషితాహారం తిని విద్యార్థుల మృతి.. రూ.10 లక్షల పరిహారం

- సోమశిల జలాశయాన్ని పరిశీలించిన సీఎం చంద్రబాబు.. అధికారులపై ఆగ్రహం
- పాఠశాలలో మొత్తం 86 మంది విద్యార్థులు ఉండగా..
- కలుషిత ఆహారంతో విద్యార్థులు మృతి.. సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి
- వారిలో 27 మంది నిన్న ఉదయం అనారోగ్యానికి గురయ్యారు.


వివరాలు 2లో..

అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలం కైలాసపట్నంలో కలుషితాహారం తినడం వల్ల విద్యార్థులు మరణించిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడారు. ఈ ఘటనపై ఉన్నతస్థాయి విచారణకు ఆదేశించారు. మిగతా..2లో

## గ్రామ సభల నిర్వహణపై పవన్ కళ్యాణ్ కీలక ఆదేశాలు


2లో

- ఉపాధి హామీ పథకంలో చేపట్టాల్సిన పనుల ఆమోదం కోసం గ్రామ సభ నిర్వహణ,
- ఉపాధి హామీ పథకం పరిధిలో 46 రకాలైన పనులు చేపట్టవచ్చని అన్నారు.
- ఈ పథకం ద్వారా రూ. వేల కోట్లు నిధులు వెచ్చిస్తున్నామని వివరించారు.

## కలుషితాహారం తిని విద్యార్థులు మృతి.. వైఎస్ జగన్ తీవ్ర దిగ్భ్రాంతి



అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలం కైలాసపట్నంలో కలుషితాహారం తినడం వల్ల విద్యార్థులు మరణించిన ఘటనపై వైయస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్.జగన్మోహన్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనలో ప్రభుత్వ నిర్లక్ష్యం చాలా స్పష్టంగా కనిపిస్తోందన్నారు. సరైన పర్యవేక్షణ కొరవడిందనడానికి ఈ ఘటన ఉదాహరణగా నిలుస్తుందన్నారు. చికిత్స పొందుతున్న ఇతర విద్యార్థులకు మంచి వైద్య సదుపాయాలను అందించాలని, మరణించిన విద్యార్థుల కుటుంబాలను ఆదుకోవాలని వైఎస్ జగన్ డిమాండ్ చేశారు. మిగతా..2లో

## రైతు రుణమాఫీ కాని వారందరికీ త్వరలోనే చేస్తాం..




- దేశ చరిత్రలో ఎప్పుడూ జరగలేదని మంత్రి పేర్కొన్నారు.
- రుణమాఫీ చేతగాని గత ప్రభుత్వం మాపై విమర్శలు చేయడం హాస్యాస్పదం.
- తెలంగాణలో రైతు రుణమాఫీ చేసినట్లు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడి తెలిపారు.

హైదరాబాద్: దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో మిగతా..2లో

## 1,213కోట్ల రూపాయలుగా ప్రభుత్వం ప్రకటించింది

అత్యుత్తమ పారిశ్రామిక విధానం అందుబాటులో కి తీసుకొస్తున్నామని చెప్పారు. 900 కోట్ల రూపాయల పెట్టుబడులతో ఏర్పాటైన ఈ సంస్థల ద్వారా 2 వేల 740 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు జపాన్‌కు చెందిన రెండు పరిశ్రమలు, యూఏఇ, సింగపూర్‌లతో పాటు భారతదేశానికి చెందిన ఒక్కో పరిశ్రమ ఏర్పాటుపై ఒప్పందాలు


వివరాలు 2లో..

అమరావతి : ఏపీలో పరిశ్రమలకు పూర్తి అనుకూల వాతావరణం ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. ప్రభుత్వం పూర్తిగా సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. అత్యుత్తమ పారిశ్రామిక విధానం అందుబాటులో కి తీసుకొస్తున్నామని చెప్పారు. అమరావతితో త్వరలో మిగతా..2లో

# ఫైబర్ నెట్ మాజీ ఎండీపై సస్పెన్షన్ వేటు

## మొదటి పేజి తరువాయి

అమరావతి, ఆగస్టు 19: ఆంధ్రప్రదేశ్ ఫైబర్ నెట్ మాజీ ఎండీ మధుసూదన్ రెడ్డిపై సస్పెన్షన్ వేటు పడింది. మధుసూదన్ రెడ్డిని సస్పెండ్ చేస్తూ సోమవారం నాడు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఫైబర్ నెట్ కార్పోరేషన్‌లో అవినీతిని కప్పి పుచ్చుకునేలా మధుసూధన్ రెడ్డి ప్రయత్నాలు చేస్తున్నారని కూటమి సర్కార్ జీవోలో పేర్కొంది. ప్రభుత్వ నిధులు దుర్వినియోగం చేశారని మధుసూదన్ రెడ్డి మీద అభియోగాలు నమోదు అయ్యాయి. నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు వ్యక్తులను ఉద్యోగుల నియామకం చేశారని ఆరోపణలు వెల్లువెత్తాయి. అలాగే మధుసూదన్ రెడ్డి రికార్డులను ట్యాంపర్ చేస్తున్నారని ఆరోపణలు వచ్చాయి. సాక్ష్యాలను ధ్వంసం చేస్తున్నారని జీవోలో ప్రభుత్వం పేర్కొంది. మధుసూధన్ రెడ్డి కేంద్ర సర్వీస్ నిబంధనలను ఉల్లంఘించినట్టు పేర్కొన్న ప్రభుత్వం.. హెడ్ క్వార్టర్సు విడిచి వెళ్లకూడదని స్పష్టం చేస్తూ జీవో జారీ చేసింది పలువురు ప్రైవేటు వ్యక్తులకు లబ్ది చేకూర్చేలా మధుసూదన్ రెడ్డి వ్యవహరించారంటూ ప్రభుత్వం జీవోలో పేర్కొంది. కాగా.. ఫైబర్ నెట్ కార్పోరేషనులో రూ. 800 కోట్ల మేర అవినీతి జరిగిందని ఏపీ సర్కార్‌కు ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ఈ క్రమంలో ఫైబర్ నెట్‌లో జరిగిన అక్రమాలపై పూర్తి విచారణకు ఆదేశించాలనే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం.

# ప్రతి అన్నకు, తమ్ముడికి రాఖీ శుభాకాంక్షలు

## మొదటి పేజి తరువాయి

అమరావతి, ఆగస్టు 19: రాఖీ పండుగను పురస్కరించుకుని సోదరులకు ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. " నా జీవితంలో, రాజకీయ ప్రస్థానంలో అడుగడుగునా అండగా ఉంటూ .. రక్త సంబంధం లేకపోయినా.. వైఎస్సార్ అనే బంధంతో నాకు తోబుట్టువుల్లాగ నిలబడి, అనుక్షణం కంటికి రెప్పలా కాపాడుకుంటూ... రక్షణగా నిలబడ్డ ప్రతి అన్నకు, ప్రతి తమ్ముడికి రాఖీ పండుగ శుభాకాంక్షలు" అని తెలిపారు.వెలకట్టలేని బంధాలను, వదులుకోలేని అనుబంధాలను గుర్తు చేసే మధుర బంధమే రక్షాబంధనం అని అన్నారు. "దేవుడు మిమ్మల్ని చల్లగా చూడాలని నా ప్రార్ధన" అంటూ వైఎస్ షర్మిల పేర్కొన్నారు. అలాగే రాఖీ పర్వదినం సందర్భంగా రాష్ట్రంలోని ఆడపడుచులకు ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు. "నా ప్రియమైన తెలుగింటి ఆడపడుచులకు, అనునిత్యం ఆశీస్సులు కురిపించే అక్కచెల్లెళ్లకు రాఖీ పండుగ శుభాకాంక్షలు" అని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. తెలుగుదేశం పార్టీ ఆది నుంచి ఆడపడుచుల పక్షపాతి అని చెప్పుకొచ్చారు. మహిళలకు ఆస్తిలో సమాన హక్కులు కల్పించడమే కాకుండా ప్రభుత్వపరంగా ఇచ్చే పథకాలను, ఆస్తులను మహిళామతల్లుల పేరు పైనే ఇచ్చే సంస్కరణ తెచ్చింది కూడా తెలుగుదేశమే అని అన్నారు. మహిళా సాధికారత కోసం 'డ్వాక్రా' సంఘాలు, బాలికా విద్యకు ప్రోత్సాహం, స్థానిక సంస్థలలో మహిళలకు రిజర్వేషన్లు వంటి విప్లవాత్మక నిర్ణయాలతో మహిళా సంక్షేమం కోసం కృషిచేశామన్నారు. "ఆడబిడ్డల ఆత్మగౌరవం, భద్రత, అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రకటిస్తూ... ఈ 'రక్షాబంధన్' సమయంలో మరోసారి శుభాకాంక్షలు తెలుపుతూ మీకు అన్నివేళలా, అన్నివిధాల అండగా ఉంటానని హామీ ఇస్తున్నాను" అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

# ఈఎస్ఐ హాస్పిటల్ వ్యవస్థని వైసీపీ భ్రష్టు పట్టించింది

## మొదటి పేజి తరువాయి

వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి , ధనుంజయ రెడ్డి కనుసన్నల్లో గత ప్రభుత్వంలో మొత్తం వ్యవస్థను నడిపించారని మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆరోపణలు చేశారు గత ఐదేళ్లలో ఈఎస్ఐ హాస్పిటల్స్ జరిగిన అవినీతిపై విజిలెన్స్ విచారణ జరుగుతుందని హెచ్చరించారు. దళారీ వ్యవస్థ కారణంగా భారీ స్థాయిలో కుంభకోణాలు జరిగాయని విమర్శలు చేశారు. వైఎస్సార్ బీమాలో జరిగిన అవినీతిపైన విచారణ జరిపిస్తామని వార్నింగ్ ఇచ్చారు. వైసీపీ ప్రభుత్వంలో టీడీపీ నాయకుల మీద కేసులు పెట్టి ఇబ్బంది పెట్టారని మంత్రి వాసంశెట్టి సుభాష్ గుర్తుచేశారు. చంద్రబాబుతో సహా అందరూ కడిగిన ముత్యం లాగా బయటకు వచ్చారని చెప్పారు. మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తను చేసిన అవినీతి ఎక్కడ బయటపడుతుందో అని భయపడి అసెంబ్లీకి రావడం లేదని అన్నారు. జగన్‌కి ఆ 10 స్థానాలు కూడా ఉండవని తేల్చిచెప్పారు. చివరికి ఆ పార్టీలో మిగిలేది జగన్ ఒక్కడేనని మంత్రి వాసంశెట్టి సుభాష్ విమర్శలు చేశారు.

# గ్రామ సభల నిర్వహణపై పవన్ కళ్యాణ్ కీలక ఆదేశాలు

## మొదటి పేజి తరువాయి

అమరావతి: ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల్లో ఈ నెల 23వ తేదీన గ్రామ సభల నిర్వహణ చేపట్టాలని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలు జారీ చేశారు. ఏపీ సచివాలయం నుంచి సోమవారం నాడు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఉపాధి హామీ పథకంలో చేపట్టాల్సిన పనుల ఆమోదం కోసం గ్రామ సభ నిర్వహణ, అందుకు సంబంధించిన విధి విధానాలపై పవన్ కళ్యాణ్ దిశానిర్దేశం చేశారు. ఉపాధి హామీ పథకం పరిధిలో 46 రకాలైన పనులు చేపట్టవచ్చని అన్నారు. ఈ పథకం ద్వారా రూ. వేల కోట్లు నిధులు వెచ్చిస్తున్నామని వివరించారు. ప్రతి రూపాయి బాధ్యతతో వ్యయం చేయాలని.. ఉపాధి హామీ పథకం లక్ష్యం అందుకోవాలని సూచించారు. జిల్లా స్థాయి అధికారుల నుంచి, మండల, గ్రామ స్థాయిలో ఉన్న అధికారులు ఈ పథకం పనులు అమల్లో బాధ్యత తీసుకోవాలని పవన్ కళ్యాణ్ ఆదేశించారు. సోషల్ ఆడిట్ విభాగం పకడ్బందీగా వ్యవహరించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో సచివాలయం నుంచి పీఆర్, ఆర్డీ ప్రిన్సిపల్ సెక్రటరీ శశిభూషణ్ కుమార్, కమిషనర్ శ్రీ కృష్ణ తేజ, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో 26 జిల్లాల నుంచి జడ్పీ సీఈవోలు, డీపీఓలు, డ్వామా పీడీలు, మండలాల నుంచి ఎంపీడీఓలు, ఈవో పీఆర్డీలు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ పథకం ఏపీఓలు హాజరయ్యారు.

# లేడీ ధోని.. సిక్సర్‌తో టీమ్‌ను ఛాంపియన్‌గా మార్చిన దీప్తి

## మొదటి పేజి తరువాయి

క్రికెట్‌లో కొన్ని షాట్లను కొంతమంది మాత్రమే ఆడగలరు. ఒక్కొక్కరిది ఒక్కో స్టైల్.. ఇటీవల కాలంలో ధోని, కోహ్లీ, రోహిత్ శర్మల గురించి అందరికీ తెలుసు.. ఈ ముగ్గురిది ఎవరి స్టైల్ వారిదే. కానీ ప్రస్తుతం భారత మహిళా క్రికెటర్ దీప్తిశర్మ వార్తల్లో నిలిచింది. ఓ క్రికెట్ లీగ్‌లో చివరి ఓవర్‌లో సిక్స్ కొట్టి టీమ్‌ను ఛాంపియన్‌గా నిలపడంతో ఆమె సిక్సర్ ప్రస్తుతం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇంగ్లాండ్ మహిళల ది హండ్రెడ్ క్రికెట్ లీగ్‌లో వేల్స్ ఫైర్, లండన్ స్పిరిట్ జట్ల మధ్య ఫైనల్ మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో ఫలితం చివరి ఓవర్ వరకు సాగింది. లండన్ స్పిరిట్ నాలుగు వికెట్ల తేడాతో గెలిచి టైటిల్ సొంతం చేసుకుంది. ఈ మ్యాచ్‌లో లండన్ స్పిరిట్ విజయంలో భారత మహిళల జట్టు స్టార్ ప్లేయర్ దీప్తి శర్మ కీలక పాత్ర పోషించింది. బౌలింగ్‌తో పాటు బ్యాటింగ్‌లో సత్తా చాటింది. చివరి ఓవర్‌లో సిక్స్ కొట్టి 2011 ప్రపంచకప్ ఫైనల్‌లో ధోనిమ కొట్టిన సిక్స్‌ను గుర్తుచేసింది. ధోని స్టైల్‌లో.. వేల్స్ ఫైర్, లండన్ స్పిరిట్ మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్ చివరి ఓవర్ వరకు కొనసాగింది. టైటిల్ గెలవడానికి లండన్ స్పిరిట్ చివరి 3 బంతుల్లో 4 పరుగులు చేయాల్సి ఉండగా.. అప్పటికే 6 వికెట్లను కోల్పోయింది. హేలీ మాథ్యూస్ బౌలింగ్ చేస్తుండగా.. దీప్తి శర్మ బ్యాటింగ్ చేస్తోంది. హేలీ మాథ్యూస్ వేసిన 20వ ఓవర్ మూడో బంతికి లాంగ్-ఆన్‌లో సిక్సర్ కొట్టిన దీప్తి శర్మ తన జట్టును ఛాంపియన్‌గా నిలిపారు. ఆ సిక్స్ కొట్టకపోయి ఉంటే ఫలితం వేరేలా ఉండి ఉండవచ్చు. దీప్తి శర్మ కొట్టిన ఈ సిక్స్ 2011 ప్రపంచకప్ ఫైనల్‌లో ఎంఎస్ ధోని కొట్టిన సిక్సర్ జ్ఞాపకాలను గుర్తుచేసిందంటున్నారు క్రికెట్ అభిమానులు. ఈ మ్యాచ్‌లో దీప్తి శర్మ 16 బంతుల్లో 16 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచింది. అంతకుముందు దీప్తిశర్మ పొదుపుగా బౌలింగ్ చేసింది. 20 బంతుల్లో 23 పరుగులు ఇచ్చి ఒక వికెట్ తీసింది. సెమీ-ఫైనల్ మ్యాచ్‌లో కూడా దీప్తి మంచి ప్రదర్శన కనబరిచింది.

# బంగారు పతకం 750 కిలోల లడ్డూలు


## మొదటి పేజి తరువాయి




దాదాపు 13 గంటల సమయం పట్టింది. 135 కిలో మీటర్లు ప్రయాణించి శనివారం అర్ధరాత్రి గ్రామానికి చేరుకొన్న వినేశ్‌కు స్థానికులు నీరాజనం పలికారు. దీంతో ఒక్క సారిగా భావోద్వేగానికి గురైన ఆమెకు.. చుట్టుపక్కల వారు, గ్రామస్థులు వెన్నుతట్టి ధైర్యం చెప్పారు. తలపాగాతోపాటు ఆమెకు కత్తి ఇచ్చి ఘనంగా సన్మానించిన గ్రామస్థులు.. ఇచ్చిన మాట ప్రకారం గోల్డ్ మెడల్ (బంగారు పతకం)తో పాటు క్రౌడ్ ఫండింగ్ ద్వారా సేకరించిన రూ. 21 వేలను బహుమానంగా అందించారు. ఇదేమీ పెద్ద మొత్తం కాకపోయినా తమ ప్రేమాభిమానాలను ఈ రూపంలో వ్యక్తపరిచారు. ఓ వాచ్‌మన్ రూ. 100.. ఇలా ప్రతి ఒక్కరూ తమ కు తోచినంతగా జమ చేశారు. అంతేకాకుండా 750 కిలోల లడ్డూలను ఫొగట్‌కు కానుకగా ఇచ్చారు. అనంతరం వాటిని ఊరంతా పంచారు. ఒలింపిక్స్ రెజ్లింగ్ 50 కిలోల విభాగంలో ఫైనల్ చేరిన వినేశ్.. 100 గ్రాముల బరువు ఎక్కువగా ఉందనే కారణంతో అనర్హతకు గురైన సంగతి తెలిసిందే. అనర్హత వేటు పడిన తర్వాత తీవ్ర భావోద్వేగానికి గురైన వినేశ్ తన కెరీర్‌కు వీడ్కోలు పలుకుతున్నట్టు ఎక్స్‌లో పోస్టు చేసింది. ఈ ప్రయాణంలో తనకు ఎంతో అండగా నిలిచిన వారందరికీ ధన్యవాదాలు తెలిపింది. అయితే, వినేశ్‌కు తొలి గురువైన పెదనాన్న మహావీర్ ఫొగట్‌ను ఆమె విస్మరించడంపై అక్క వరుసైన గీతా ఫొగట్, బబిత ఫొగట్ సోషల్ మీడియా ద్వారా తమ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ పోస్టులపై వినేశ్ భర్త సోమ్‌వీర్ స్పందించాడు. ఆ సమయంలో తీవ్ర వేదనలో ఫొగట్ ఆ ట్వీట్ చేసినట్టు తెలిపాడు. పారిస్ ఒలింపిక్స్‌లో ఆమెకు సహకరించిన వారినే ఆ సందర్భంగా ప్రస్తావించినట్టు చెప్పాడు. అయితే, వీటన్నింటికి వినేశ్ ఒక్కసారిగా ఫుల్ స్టాప్ పెట్టింది. గ్రామానికి చేరుకొన్న ఆమె మహావీర్‌ను కలసింది. కన్నీళ్లు పెట్టుకొన్న వినేశ్‌ను ఆయన దగ్గకు తీసుకొని ఓదార్చారు ఒలింపిక్ పతకం చేజారడమనేది నా జీవితానికే అతిపెద్ద గాయం. అది మానడానికి ఎంత సమయం పడుతుందో చెప్పలేను. నాకు దక్కుతున్న ఆదరాభిమానాలను చూస్తుంటే వేగంగా కోలుకొని మళ్లీ రెజ్లింగ్‌లోకి పునరాగమనం చేస్తానేమోననిపిస్తోంది. నా రికార్డులను నా గ్రామం వారే అధిగమించాలి. లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా గత ఏడాది కాలంగా మేము చేస్తున్న పోరాటం కొనసాగిస్తాం. దేవుడి దయతో నిజం బయట పడుతుంది.

# రైతు రుణమాఫీ కాని వారందరికీ త్వరలోనే చేస్తాం..

## మొదటి పేజి తరువాయి



రైతు రుణమాఫీ చేసినట్లు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన రుణమాఫీ దేశ చరిత్రలో ఎప్పుడూ జరగలేదని మంత్రి పేర్కొన్నారు. రైతులను ఏనాడూ పట్టించుకోని బీఆర్ఎస్, బీజేపీ నేతలు పథకం అమలుపై తప్పుడు ప్రచారాలు చేస్తూ వారిని రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారంటూ ఆగ్రహించారు. ఈ సందర్భంగా ఆయన హైదరాబాద్ జలసౌధలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొన్నారు.

తప్పుడు ప్రచారాలు నమ్మొద్దు..

ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. " కేంద్ర బీజేపీ ప్రభుత్వం, తెలంగాణలో పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ అన్నదాతలను ఏనాడూ పట్టించుకోలేదు. ప్రకృతి వైపరీత్యాలకు నష్టపోయిన రైతన్నలను బీఆర్ఎస్ ప్రభుత్వం ఏరోజూ ఆదుకోలేదు. రుణమాఫీ చేతగాని గత ప్రభుత్వం మాపై విమర్శలు చేయడం హాస్యాస్పదం. ఇంత వేగంగా మాఫీ చేసిన చరిత్ర కాంగ్రెస్‌దే. కొన్ని కారణాల వల్ల కొంతమందికి మాఫీ జగలేదన్నది వాస్తవం. వారి సమస్య త్వరలోనే పరిష్కరించి నగదు అందజేస్తాం. మాఫీ కాని రైతులను బీఆర్ఎస్, బీజేపీ నేతలు రెచ్చగొడుతున్నారు. వారిని ఉద్దేశపూర్వకంగా రెడ్లపైకి తెస్తున్నారు. ప్రతిపక్షాల మాటలను రైతులు వినొద్దు. త్వరలోనే మీకు పూర్తి రుణ మాఫీ చేస్తాం.

### అందుకే మాఫీ అవ్వలేదు..

రెండుసార్లు రూ.లక్ష రుణమాఫీ ప్రకటించిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం మొదటి, రెండో దశలో చేసిన రుణమాఫీ రైతుల వడ్డీకే సరిపోయింది. అలాంటి నేతలు ఇవాళ మాపై విమర్శలు చేస్తున్నారు. ఏ కారణం చేతనైనా రుణమాఫీ కాకపోతే త్వరలోనే అవుతుంది. రైతులు కంగారు పడాల్సిన పనిలేదు. లక్షా 20వేల ఖాతాల ఆధార్ నెంబర్లు సరిగా లేకపోవడం వల్ల ఆ రైతులకు రుణమాఫీ ఆగింది. అలాగే లక్షా 61వేల అకౌంట్లకు ఆధార్, పాస్ బుక్ పేర్లు వేర్వేరుగా ఉన్నాయి. లక్షా 50వేల ఖాతాల్లో బ్యాంకు తప్పిదాలు ఉన్నాయి. 4లక్షల 83వేల అకౌంట్లకు రేషన్ కార్డు వెరిఫికేషన్ చేయాల్సి ఉంది. మరో 8లక్షల అకౌంట్లకు రూ.2లక్షల కంటే ఎక్కువ రుణాలు ఉన్నాయి. వీటన్నింటిని పరిష్కరిస్తాం. రూ.2లక్షలపైన రుణాలు ఉన్న రైతులు పైమొత్తం చెల్లించిన తర్వాత వారికి రుణమాఫీ అవుతుంది. సమస్యల పరిష్కారానికి అన్ని మండల కేంద్రాల్లో ఫిర్యాదు కేంద్రాలు ఏర్పాటు చేశాం. అర్హత ఉన్న ప్రతీ రైతుకు రుణమాఫీ జరుగుతుంది" అని చెప్పారు.

# వైసీపీకి తొత్తుగా పనిచేసిన విజయ్.. సీబీఎన్ దెబ్బతో పండిన పాపం!

అమరావతి: వైసీపీకి తొత్తులుగా పనిచేసిన ఐఏఎస్, ఐపీఎస్‌ల నుంచి సీఐ వరకూ ఇలా ఏ ఒక్కరినీ వదలకుండా కూటమి సర్కార్ చేయాల్సిన శాస్తి చేస్తోంది. వైసీపీతో అంటకాగిన కొందరు ఐఏఎస్, ఐపీఎస్‌ల పరిస్థితి ఎలా ఉందన్నది రెండు మూడు నెలలుగా మనందరం చూస్తూనే ఉన్నాం. ఈ క్రమంలోనే.. రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ మాజీ కమిషనర్ తుమ్మా విజయ్ కుమార్ రెడ్డి వంతు వచ్చింది. అధికారంలో ఉన్నన్ని రోజులు సమాచార శాఖను సొంత ఎస్టేట్‌లా భావించి రెచ్చిపోయారు. ఐ అండ్ పీఆర్ కార్యాలయాన్ని వైసీపీ కార్యాలయంగా మార్చేసి ఆడిందే ఆట.. పాడిందే పాట అన్నట్లుగా ప్రవర్తించారు. సీన్ కట్ చేస్తే ప్రభుత్వం మారగానే విజయ్ పాపం పండింది. పదవీకాలంలో ఉండగా విజయ్ కుమార్ భారీ అవినీతికి పాల్పడ్డారని ప్రభుత్వానికి పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందాయి. వందల కోట్లను నీలి మీడియాకు దోచిపెట్టారని ఆరోపణలు వెల్లువెత్తాయి.

పాపం పండినట్లే..!

ఓ వైపు వరుస ఫిర్యాదులు, మరోవైపు ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో విజయ్ కుమార్‌పై సీఎం నారా చంద్రబాబు విచారణకు ఆదేశించారు. ఈ మేరకు తుమ్మా చేసిన అక్రమాలపై విచారణ చేయాలని సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్‌ను ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ వ్యవహారాన్ని విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విచారణకు ప్రభుత్వం నివేదించినది. 1990వ బ్యాచ్‌కు చెందిన విజయ్ కుమార్ రెడ్డి.. 2019 జూన్ 11న కేంద్ర సర్వీసుల నుంచి ఆంధ్రప్రదేశ్‌కు డిప్యూటేషన్‌పై వచ్చారు. క్విడ్ ప్రోకో, నెపోటిజం(సాక్షికి లబ్ది చేకూర్చడం), అవినీతి.. అక్రమాలపై విచారణ చేయాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. ఒక్క సాక్షి మీడియాకే రూ. 400 కోట్లకు పైగా ప్రకటనలు ఇచ్చారు. సాక్షి మీడియా మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి చెందినది కావడంతో భారీగా ప్రకటనలు ఇవ్వడం జరిగింది. నిబంధనలకు విరుద్ధంగా ఇచ్చారని విజయ్ కుమార్ రెడ్డిపై నాటి నుంచే ఆరోపణలు వస్తున్నాయ్. 2019 నుంచి 2024 మార్చి వరకు ఆయన హయంలో ఇచ్చిన మీడియా ప్రకటనల్లో అక్రమాలపై కూటమి ప్రభుత్వం విచారణ చేయనున్నది. ఏపీ డిప్యూటేషన్ ముగియడంతో కలకత్తాలో పీఐబీ డైరెక్టర్ జనరల్‌గా ఈ మధ్యనే విజయ్ జాయిన్ అయ్యారు. తుమ్మాపై విచారణను కేంద్ర ప్రభుత్వానికి కూడా సమాచారం పంపాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.




రెండేళ్లు వద్దు.. రెండ్రోజుల్లో వెళ్లిపోతా!

ఢిల్లీ నుంచి డిప్యూటేషన్‌పై వచ్చిన విజయ్.. ప్రభుత్వం మారినా సరే రెండేళ్లపాటు ఇక్కడే ఉంటానని కేంద్రాన్ని అనుమతి కోరారు. అయితే.. ఒక్కసారిగా యూటర్న్ తీసుకుని రెండు రోజుల్లో వెళ్లిపోతానని చెప్పడం చర్చనీయాంశమైంది. ఇదంతా జూన్-06న జరిగింది. వైఎస్ జగన్ అధికారంలోకి రాగానే 2019 జూన్ 10న విజయ్‌కుమార్ రెడ్డి కేంద్ర సర్వీసుల నుంచి డిప్యుటేషన్‌పై రాష్ట్రానికి వచ్చారు. జూన్-09న ఆయన డిప్యుటేషన్ ముగిసింది. అయితే ఆయన డిప్యుటేషన్‌ను మరో రెండేళ్లు పొడిగించాలని కోరుతూ ఇటీవలే కేంద్రానికి సీఎస్ జవహర్ రెడ్డి వినతి కూడా పంపారు. కోడ్ ఉన్నందున నాడు సమాధానం రాకపోగా.. ఈలోపు రాష్ట్రంలోని ఓటర్లు వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపారు. దీంతో ఉలిక్కిపడ్డ విజయ్ కుమార్ రెడ్డి సచివాలయానికి వెళ్లి అందరికీ బై బై చెప్పారు. అనంతరం సీఎస్‌ను కలిసి 'నాకు డిప్యుటేషన్ పొడిగింపు వద్దు.. రెండు రోజుల్లో వెళ్లిపోతా.. రిలీవ్ చేయండి' అని విజయ్ కోరడంపై నాడు పెద్ద రాద్ధాంతమే జరిగింది.

# కలుషితాహారం తిని విద్యార్థులు మృతి.. వైఎస్ జగన్ తీవ్ర దిగ్భ్రాంతి

## మొదటి పేజి తరువాయి

తప్పుడు ప్రచారాలు, బురద జల్లుడు కార్యక్రమాలు ఇకనైనా మాని వ్యవస్థలపై దృష్టి పెట్టాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి హితవు పలికారు.

కలుషిత ఆహారంతో విద్యార్థులు మృతి.. సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి

కైలాసపట్నంలోని ఓ అనాథాశ్రమంలో కలుషిత ఆహారం తిని పలువురు విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. పాఠశాలలో మొత్తం 86 మంది విద్యార్థులు ఉండగా.. వారిలో 27 మంది నిన్న ఉదయం అనారోగ్యానికి గురయ్యారు. వారికి వాంతులు, విరేచనాలు కావడంతో సిబ్బంది హూటాహూటిన స్థానిక ఆస్పత్రికి తరలించారు. ఇక, తీవ్ర అస్వస్థతకు గురైన స్టూడెంట్స్ లో ఏడుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు డాక్టర్లు వెల్లడించారు. కాగా, ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిలో నలుగురు మరణించగా.. మరో నలుగురు పరిస్థితి విషమంగా ఉంది. ఈ విషయం అధికారుల దృష్టికి వెళ్లడంతో.. డిప్యూటీ డీఈఓ ఎంక్వైరీకి ఆదేశాలు జారీ చేశారు. పాఠశాలలో ఫుడ్ పాయిజన్ జరగడంతోనే విద్యార్థులు అనారోగ్యం బారిన పడి ఉంటారని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. నలుగురు విద్యార్థుల మృతితో.. కైలాసపట్నంలో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# 1,213కోట్ల రూపాయలుగా ప్రభుత్వం ప్రకటించింది

## మొదటి పేజి తరువాయి

ఇంటింటికి గ్యాస్ తో పాటుగా ఏసీ కూడా అందిస్తామని చెప్పుకొచ్చారు. శ్రీసిటీలో రానున్న రోజుల్లో మరిన్నికొత్త పరిశ్రమలు ప్రారంభం అవుతాయని సీఎం ఆశాభావం వ్యక్తం చేసారు. సీఎం చంద్రబాబు తిరుపతి జిల్లా శ్రీసిటీలో పలు ప్రాజెక్టులను ప్రారంభించారు.మొత్తం 15 సంస్థల కార్యకలాపాలను ఆయన ప్రారంభించిన ఆయన మరో ఏడు సంస్థల కార్యాలయాలకు శంకుస్థాపన చేశారు. ఇక, పలు సంస్థలను చెందిన ప్రతినిధులతో సమావేశమయ్యారు. దక్షిణ కొరియాకు చెందిన ఎల్‌జికెమ్, ఇజ్రాయిల్‌కు చెందిన నియోలింక్, జపాన్‌కు చెందిన నైడిక్, ఓజెఐ ఇండియా ప్యాకేజ్, జర్మనీకి చెందిన బెల్ పరిశ్రమలతో పాటు భారతదేశానికి చెందిన అడ్మైర్, ఆటోడేటా, బాంబేకోటెడ్ స్పెషల్ స్టీల్స్, ఈప్యాక్, ఇఎస్ఎస్‌కెఏవై, ఎవర్‌షైన్, జేజీఐ, త్రినాత్, జెన్‌లెనిన్ సంస్థల కార్యాకలాపాలకు చంద్రబాబు శ్రీకారం చుట్టారు. రూ. 900 కోట్ల రూపాయల పెట్టుబడులతో ఏర్పాటైన ఈ సంస్థల ద్వారా 2 వేల 740 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించాయని చంద్రబాబు ప్రకటివంచారు. చైనాకు చెందిన ఎన్‌జీసీ, బెల్జియంకు చెందిన వెర్మేరియన్, జపాన్‌కు చెందిన ఏజీ అండ్ పీ పరిశ్రమలకు శంకుస్థాపన చేశారు. ఇదే సందర్భంగా జపాన్‌కు చెందిన రెండు పరిశ్రమలు, యూఏఇ, సింగపూర్‌లతో పాటు భారతదేశానికి చెందిన ఒక్కో పరిశ్రమ ఏర్పాటుపై ఒప్పందాలు చేసుకున్నారు. వాటి పెట్టుబడుల విలువ 1,213కోట్ల రూపాయలుగా ప్రభుత్వం ప్రకటించింది. పెట్టుబడుల ఆకర్షణకు ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను సీఎం వివరించారు.

# రిక్లెయిమ్ ది నైట్ పేరిట కోల్‌కతా వీధుల్లో మహిళల నిరసనలు

## మొదటి పేజి తరువాయి




వందలాది మంది మహిళలు నిరసన చేపట్టారు. వర్షాన్ని సైతం లెక్క చేయకుండా జాదవ్‌పూర్, గరియా, బెహాలా పర్ణశ్రీ, కన్నా, లేక్ టౌన్ సహా ఇతర ప్రాంతాల్లో వయస్సుతో నిమిత్తం లేకుండా మహిళలంతా మాకు న్యాయం కావాలి అని నినదించారు. బెంగాలీ సినీ పరిశ్రమకు చెందిన ప్రముఖ దర్శకులు అరిందమ్ సిల్, కౌశిక్ గంగూలీ, నటి చుర్ని గంగూలీ కూడా ఈ ఆందోళనలో భాగస్వామ్యమయ్యారు. హత్యాచారానికి వ్యతిరేకంగా నిరసనలను అణిచివేసేందుకు పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ యత్నిస్తున్నారని బాధితురాలి తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ కేసులో సిబిఐ దర్యాప్తు చేపడుతోంది. ఆర్‌జి కార్ ఆస్పత్రి మాజీ ప్రిన్సిపల్ సందీప్ గోష్‌ను సిబిఐ విచారిస్తోంది.

### ఢిల్లీ, ముంబయిల్లోనూ కొనసాగుతున్న నిరసనలు

ఢిల్లీ, ముంబయిల్లోనూ విద్యార్థులు నిరసనలు కొనసాగుతన్నాయి. ముంబయిలోని ఆజాద్ మైదాన్‌లో వైద్యులతో పాటు స్థానికులు ఆందోళన చేపట్టారు. ్పతి సంస్థ భద్రతను కలిగి ఉండాలని మేము ప్రభుత్వాన్ని కోరుతున్నాము. స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్లు దాటినా మనకు భద్రత లేకపోతే ప్రయోజనం ఏమిటి? వైద్యులు ఎల్లప్పుడూ మొదట రోగుల గురించి ఆలోచిస్తారు. వారి భద్రత గురించి కాదు. పని ప్రదేశాలు సురక్షితంగా లేకపోతే వైద్యుల పరిస్థితి ఏమిటి ?్న అని డాక్టర్ ప్రేర్నా గోమ్స్ ప్రశ్నించారు.

# ప్రాజెక్టులపై చంద్రబాబు నిర్లక్ష్యం.. వైఎస్ జగన్ మండిపాటు

## మొదటి పేజి తరువాయి

ప్రయత్నిస్తున్నట్టు ఎక్కడా కనిపించడం లేదని మండిపడ్డారు. 'గతంలోనూ, 2014-19 మధ్య కూడా సాగునీటి ప్రాజెక్టుల విషయంలో చంద్రబాబు వైఖరి వల్ల రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది. అమాంతంగా సివిల్ వర్క్స్ ఎస్టిమేట్లు పెంచి కాంట్రాక్టులు ఇవ్వడం మీద చంద్రబాబుకు ఉన్న యావ, నిర్వాసితులను ఆదుకోవడంలో ఎప్పుడూ కనిపించలేదు. గండికోటకు సంబంధించి కూడా ఆర్ అండ్ ఆర్ పూర్తి చేసి, నీళ్లు నింపడంలోనూ తీవ్ర నిర్లక్ష్యం చూపారు. వైయస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాతే ఈ ప్రాజెక్టు నిర్వాసితులకు సుమారు రూ.1000 కోట్లు చెల్లించి, పూర్తిస్థాయిలో 27 టీఎంసీల నీటిని నిల్వ చేయగలిగాం. అలాగే చిత్రావతి ప్రాజెక్టుకు సంబంధించి కూడా ఆర్ అండ్ ఆర్ కింద రూ.250 కోట్లను మా ప్రభుత్వమే చెల్లించి పూర్తిస్థాయిలో 10 టీఎంసీల నీటిని నిల్వ చేయగలిగాం. బ్రహ్మసాగర్‌కు కూడా రూ.60 కోట్ల ఖర్చుతో డయాఫ్రం వాల్ పూర్తి చేసి, శ్రీశైలం నుంచి తెలుగు గంగ కెనాల్ లైనింగ్ కూడా పూర్తి చేసి, 17వేల క్యూసెక్కుల నీటిని తీసుకెళ్లగలిగాం. తద్వారా 17 టీఎంసీల పూర్తి స్థాయి నీటిని నిల్వ చేయగలిగాం. ఎప్పుడో పూర్తైన పులిచింతల ప్రాజెక్టు ఆర్ అండ్ ఆర్‌ను కూడా చంద్రబాబు అప్పుడు పట్టించుకోలేదు. దాని కోసం కూడా రూ.140 కోట్లను మా వైయస్సార్‌సీపీ ప్రభుత్వమే ఖర్చు చేసి పూర్తిస్థాయి సామర్థ్యం 46 టీఎంసీల నీటిని నిల్వ చేశాం. ప్రస్తుతం కరవు నేలకు అందాల్సిన కృష్ణా వరద జలాలన్నీ కూడా శ్రీశైలం, నాగార్జునసాగర్ మీదుగా కడలిపాలు అవుతున్న నేపథ్యంలో వెలిగొండ ఆర్ అండ్ ఆర్ అంశంపై దృష్టి పెట్టాలని, వెంటనే ఈ ప్రాజెక్టు ఆర్ అండ్ ఆర్ కింద చెల్లింపులు చేసి ఈ సీజన్‌లోనే నీటిని నింపి సాగు, తాగునీటిని అందించాలని చంద్రబాబును డిమాండ్ చేస్తున్నాను' వైఎస్ జగన్ పేర్కొన్నారు.

# కలుషితాహారం తిని విద్యార్థుల మృతి.. రూ.10 లక్షల పరిహారం

## మొదటి పేజి తరువాయి

బాధిత విద్యార్థుల కుటుంబసభ్యులు లేదా సంరక్షకులకు రూ.10 లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. జాషువా, భవాని, శ్రద్ధ, నిత్య అనే నలుగురు విద్యార్థులు మృతి చెందినట్లు గుర్తించారు. కైలాసపట్నంలోని ఓ అనాథాశ్రమంలో కలుషిత ఆహారం తిని పలువురు విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. పాఠశాలలో మొత్తం 86 మంది విద్యార్థులు ఉండగా.. వారిలో 27 మంది నిన్న ఉదయం అనారోగ్యానికి గురయ్యారు. వారికి వాంతులు, విరేచనాలు కావడంతో సిబ్బంది హూటాహూటిన స్థానిక ఆస్పత్రికి తరలించారు. ఇక, తీవ్ర అస్వస్థతకు గురైన స్టూడెంట్స్‌లో ఏడుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు డాక్టర్లు వెల్లడించారు. కాగా, ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిలో నలుగురు మరణించారు. మిగతా 23 మందికి నర్సీపట్నం, అనకాపల్లి, విశాఖ కేజీహెచ్ ఆస్పత్రుల్లో చికిత్స అందిస్తున్నారు. అనకాపల్లి జిల్లా కోటపురట్ల మండలం కైలాస పట్టణం అనాథాశ్రమంలో కలుషితాహారం తిని జాషువా, భవానీ, శ్రద్ధ, నిత్య అనే విద్యార్థులు మృతిచెందిన ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని మంత్రి నారా లోకేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై సహచరుడు, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్లతో మాట్లాడినట్లు వెల్లడించారు. అనకాపల్లి ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న 17మంది విద్యార్థులకు మెరుగైన చికిత్స అందించాల్సిందిగా అధికారులను ఆదేశించామన్నారు. మృతిచెందిన విద్యార్థుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు అప్రమత్తతతో వ్యవహరించాలని కోరుతున్నామన్నారు.

# నిజామాబాద్ లో కుండపోత వర్షం..

కంఠేశ్వర్ నిజామాబాద్ నగరంలో ఉండకూడదు వర్షం కురిసింది. సోమవారం మధ్యాహ్నం వాన ప్రారంభమైంది. సుమారు గంటసేపటి పైగా జోరు వాన పడింది. మధ్యాహ్నం 2 గంటల నుంచి వర్షం కురుస్తూనే ఉంది. వర్షం కారణంగా మురికి కాల్వలు పొంగి పొర్లగా రోడ్లపై నీరు నిలిచింది. ఉరుములతో కూడిన కుండపోత వర్షం కురుస్తుండడంతో రోడ్లపైకి వరద నీరు చేరింది. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. దీనితో వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కాగా ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఎండగా ఉండి వాతావరణం ఒక్కసారిగా మారి అకస్మాత్తుగా వర్షం కురవడం మొదలయింది. నగరంలోని పలు ప్రాంతాల్లో కుండపోత వర్షం కొయ్యడం తో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. కంటేశ్వర్ రైల్వే కమాన్ క్రింద నుండి వెళ్లే మార్గంలో వంతెన కింద భారీగా వరద నీరు వచ్చి చేరింది. దీంతో ఈ మార్గంలో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ఆర్టీసీ బస్సుతో పాటు పలు వాహనాలు వరద నీటిలో ఇరుక్కుపోయాయి. మరోవైపు నగరంలోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. నగరంలోని లోతట్టు ప్రాంతాలైన కంటేశ్వర్, చంద్రశేఖర్ కాలనీ, డి 3 కెనాల్కట్ట ప్రాంతాలు పూర్తిగా జలమయమయ్యి. అర్సపల్లి, నాగారం, బోర్గం తదితర ప్రాంతాలలో మీరు రోడ్లమీదకి చేరడంతో నిజాంబాద్ నగరంలోని ముఖ్య ప్రాంతాలు కంటేశ్వర్ రైల్వే కమాన్ ఎన్టీఆర్ చౌరస్తా బస్టాండ్ రైల్వే స్టేషన్ గాంధీ చౌక్ ఆర్ఆర్ చౌరస్తా వర్ని చరస్తా ఆటోనగర్ బాబన్నసపాడు అర్సపల్లి చౌరస్తా తదితర ప్రాంతాలలో ట్రాఫిక్కు అంతరాయం కలిగింది.

## హామీల అమలుకై ఈనెల 22న చలో హైదరాబాద్



రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల అమలు **ఆగస్టు 19 జనం రిపోర్టర్ :** ఉదయం 11 గంటలకు ఇందిరాపార్క్ వద్ద ధర్నా కార్యక్రమాన్ని చేపట్టినట్లు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి హనుమంతు తెలిపారు. సోమవారం అమరచింత లో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి తెల్ల రేషన్ కార్డు ఇవ్వాలి ఇంటి స్థలం లేని వారికి ఇంటి స్థలాన్ని గృహ నిర్మాణానికి 10 లక్షల రూపాయలు ఇవ్వాలని అర్హులైన వారందరికీ ప్రభుత్వ వాగ్దానం ప్రకారం పెన్షన్లు ఇవ్వాలి జీవన భృతి ఇవ్వాలి రైతంగా రుణాలను రద్దు చేయాలి కొత్త రుణాలు ఇవ్వాలి పంటల బీమా పథకము వెంటనే అమలు చేయాలి వాస్తవ సాగుదారులందరికీ రైతు భరోసా అందించాలి 20 ఎకరాల లోపు ఉన్న వారిని ఎంపిక చేసి 10 ఎకరాల వరకు రైతు భరోసా అందించాలి కౌలు రైతులకు గుర్తింపుకు నిర్దిష్ట చర్యలు చేపట్టాలి ధరణి సమస్యలను వెంటనే పరిష్కరించాలి వ్యవసాయ కార్మికులకు ప్రకటించిన 12000 రూపాయల జీవనభృతిని వెంటనే అమలు చేయాలి జీవన వ్యాయానికి అనుగుణంగా పెంచాలి భవన నిర్మాణ ఇతర అసంఘటిత కార్మికులకు సెలవులతో కూడిన కనీస వేతనాలను అమలు చేయాలి కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలి విద్యార్థులకు స్కాలర్షిప్ ను ఫీజు రియంబర్స్మెంట్ ఆరోగ్యశ్రీ బకాయిలను వెంటనే చెల్లించాలి నిరుద్యోగ ఖాళీలపై శ్వేతపత్రం ప్రకటించి జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలి పోడు సాగు దారులందరికి పట్టాలను సాగు హక్కులను కల్పించాలి ఆటో కార్మికులకు ఏడాదికి 12000 ఇవ్వాలి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి తదితర డిమాండ్లతో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపును ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది పోస్టర్ విడుదల కార్యక్రమంలో భాగంగా పార్టీ డివిజన్ కార్యదర్శి ప్రసాదు, పార్టీ మండల కార్యదర్శి కె రాజన్న, టౌన్ కార్యదర్శి సామేలు, భక్తి బాలస్వామి ఎసన్న పాల్గొన్నారు.

## రామగుండం కారపరేషన్ లో రోజు రోజు
# పెరిగి పోతున్న కుక్కల దాడులు...
### వెంటనే వీధి కుక్కల పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయాలి...



రామగుండం **ఆగస్టు 19 జనం రిపోర్టర్ :**సోమవారం ఉదయం 5 గంటలకు ఎన్టీపీసీ మార్నింగ్ వాకింగ్ వెళుతుండగా ఎన్టీపీసీ పెర్మెంట్ టౌన్ చీఫ్ వాటర్ ట్యాంక్ సమీపంలో మరో సంఘటన జరిగింది. ఎం మురళి, ఎన్టీపీసీ ఐటీ డిపార్ట్మెంట్ ఉద్యోగి చొక్కా, ప్యాంటును కుక్క చింపేసి వెంటనే కిందపడిపోయి కుక్కకాటుకు కూడా గురయ్యాడు.ఇంతకు ముందు ఇలాంటి సంఘటనలు ఎన్నో జరిగాయి. మున్సిపల్ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం చాల విడ్డూరంగా ఉంది. రోజురోజుకు కుక్కల దాడులు పెరిగిపోతున్నాయి. ప్రతిరోజు ఎక్కడో ఒక చోట చిన్నారులపై కుక్కలు దాడి చేస్తూనే ఉన్నాయి. తెలంగాణ పెద్దపల్లి జిల్లా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కుక్కల స్వైర విహారం కొనసాగుతోంది.కొన్ని రోజుల క్రితం నగరంలోని 48వ. డివిజన్ మారుతీ నగర్లో ఓ పిల్లవాడిపై కుక్క దాడి చేసింది. రోడ్డుపై ఒంటరిగా నడుస్తూ వెళుతున్న పిల్లవాడిపై వెనక నుంచి పరుగున వచ్చి దాడికి పాల్పడింది. ఈ ఘటనతో పిల్లవాడు కింద పడిపోయాడు. దానిని చూసి అక్కడున్న స్థానికులు కుక్కను తరిమేశారు. చిన్నారి చేతికి గాయాలవడంతో చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. జరిగిన ఘటన అంతా సమీపంలో ఉన్న సీసీటీవీలో రికార్డైంది. కుక్క దాడి దృశ్యాలు బయటకి రావడంతో ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో ప్రస్తుతం వైరల్ అయింది. నగరంలో కోతులు, పందులు, కుక్కల దాడులు పెరిగిపోయాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మునిసిపల్ పరిధిలోని వీధి కుక్కల కోసం పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయాలని, తెలంగాణ హైకోర్టు చీఫ్ జస్టిస్ అలోక్ ఆరాధే, జస్టిస్ జే శ్రీనివాసరావు నేతృత్వంలోని డివిజన్ బెంచ్ ఆదేశించింది.



కుక్కకాటు కేసుల నిర్వహణకు ప్రత్యేకంగా హెల్ప్లైన్ను ఏర్పాటు చేయాలని కోర్టు కోరింది. వీధి కుక్కల బెడదను పరిష్కరించాలని కోరుతూ దాఖలైన రెండు ప్రజా ప్రయోజన వ్యాజ్యాల (పిఐఎల్) విచారణ సందర్భంగా ఈ ఆదేశాలు వెలువడ్డాయి. ఇలాంటి ఘటనలు జరగకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణ చర్యలు తీసుకోవాలని పిఐఎల్లు కోరాయి. డివిజన్ బెంచ్ ప్రకారం, కుక్కల బెదిరింపులను ఎదుర్కోవడంలో అర్బన్ కమ్యూనిటీ డెవలప్మెంట్, శానిటేషన్, వెటర్నరీ వింగ్ల సిబ్బందికి శిక్షణ ఇవ్వడానికి జంతు సంక్షేమ సంస్థ అయిన హ్యూమన్ సొసైటీ ఇంటర్నేషనల్ నుండి మాస్టర్ ట్రైనర్ల సేవలను మన రామగుండం లో కూడా మున్సిపల్ అధికారులు ఉపయోగించుకుంటే కొంతవరకు కుక్కల దాడి నుండి ప్రజలను కాపాడవచ్చు బాధ్యతాయుతమైన పెంపుడు జంతువుల యాజమాన్యం , స్టెరిలైజేషన్ యొక్క ప్రాముఖ్యత, వీధి కుక్కల పట్ల మానవీయంగా వ్యవహరించడంపై ప్రజలకు అవగాహన కల్పించడానికి దేశవ్యాప్తంగా ప్రచారాలను అమలు చేయడం అవసరం. ఇప్పటికే ఉన్న చట్టాల అమలును పటిష్టపరచడం నియమాలను సమర్థవంతంగా అమలు చేయడానికి మునిసిపాలిటీలు, స్థానిక అధికారులకు తగిన శిక్షణ, నిధులు ఉండేలా చూసుకోవాలి.

## ఆగస్టు 21న భారత్ బంద్ ని విజయవంతం చేయాలి
## మాలమహానాడు అధ్యక్షుడు కునమల్ల చంద్రయ్య



చొప్పదండి **ఆగస్టు 19 జనం రిపోర్టర్ :** ఎస్సీ ఉప వర్గీకరణ పై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ను నిరసిస్తూ అగస్టు 21 న జరిగే భారత్ బంద్ కు చొప్పదండి మండల కేంద్రంలో అందరు సహకరించాలని వర్గీకరణ వ్యతిరేఖ పోరాట సమితి,మండల మాలమహానాడు అధ్యక్షుడు కునమల్ల చంద్రయ్య ప్రజలకు విజ్ఞతి చేశారు.ఈ సందర్భంగా

### కోర్టు తీర్పు పై మండల అధ్యక్షుడు మాట్లాడుతూ..

ఎస్సీ ఉప వర్గీకరణ చేసుకునే వెసులుబాటును రాష్ట్రాలకు కల్పిస్తూ, అగస్టు 1 న దేశ అత్యున్నత న్యాయస్థానం సు ప్రీంకోర్టు 7 గురి దర్మాసనం, ఇచ్చిన తీర్పును నిరసిస్తూ,కోర్టు నిర్ణయాలల్లో రాజకీయ జోక్యంను వ్యతిరేఖిస్తూ దేశవ్యాప్తంగా ఉన్న దళిత సంఘాల భారత్ బంద్ పిలుపు మేరకు అగస్టు 21 జరిగే బంద్ కు..చొప్పదండి పట్టణ కేంద్రం లో ని వ్యాపార,వాణిజ్య రంగాలు,విద్యాసంస్థలు, ప్రైవేటు , ఆర్టీసి యాజమాన్యంలు సహకరించాలని మండలం లోని అన్ని వర్గాల ప్రజలు శాంతియుతంగా బందు పాటించాలని కోరారు.అలాగే రాజ్యాంగ సవరణ జరగకుండా...వర్గీకరణ ఎలా సాధ్యం అని ప్రశ్నించారు, దళితుల్ని రాజ్యాధికారం నుండి దూరం చేసే ఈ కుట్రలను తిప్పికొట్టాలని అంబేద్కర్ వాదులను కోరారు. మండలం లోని అన్ని వర్గాల ప్రజలు శాంతియుతంగా బందు పాటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి యశోద రాజయ్య,ఉపాధ్యక్షులు,పురుషోత్తం కనకయ్య,కళ్లెం రాజు,శ్రీనివాస్,యూత్ చింతల వినయ్,కాయిత, మొగురం అజయ్,అనంతుల శేఖర్, కునమల్ల దేవరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు నాయిని మదనయ్యకు ఘన నివాళి



గోదావరిఖని, **ఆగస్టు 19 జనం రిపోర్టర్ :**సీనియర్ జర్నలిస్టు నాయిని మదనయ్య దశదిన కర్మలకు సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్, రామగుండం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పరకాల లక్ష్మీనారాయణ గౌడ్ తమ సభ్యులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మృతుడు మధునయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు జోహార్లు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ నాయుని మదనన్న పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో రామగుండం ప్రెస్ క్లబ్ సభ్యులు వెన్నెల శ్రీనివాస్, పోతుల జాన్, మహంకాళి సంపత్, సమ్మయ్య, సమతా సైనిక దళ్ నాయకులు చీమల ఆనంద్ , చిదురు వసంతరావు, దొడ్డే శ్రీనివాస్ వర్మ, చందనగిరి కుమార్, ఆత్రం హరీష్, శ్రీనివాస్ మృతుని కుటుంబ సభ్యులు నాయిని హరీష్, హరిదీప్ తదితరులు పాల్గొన్నారు

## జర్నలిస్టు నాయిని మదనయ్యకు ఘన నివాళి....

రామగుండం **ఆగస్టు 19 జనం రిపోర్టర్ :** ఆదివారం సీనియర్ జర్నలిస్టు నాయిని మదనయ్య దశదిన కర్మలకు సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు" సమతా ఫౌండేషన్" చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్, రామగుండం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పరకాల లక్ష్మీనారాయణ గౌడ్ తమ సభ్యులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మృతుడు మధునయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు, జోహార్లు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ. నాయిని మదనన్న పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో రామగుండం ప్రెస్ క్లబ్ సభ్యులు వెన్నెల శ్రీనివాస్, పోతుల జాన్, మహంకాళి సంపత్, సమ్మయ్య, "సమతా సైనిక దళ్" నాయకులు చీమల ఆనంద్ , చిదురు వసంతరావు, దొడ్డే శ్రీనివాస్ వర్మ, చందనగిరి కుమార్, ఆత్రం హరీష్, శ్రీనివాస్ మృతుని కుటుంబ సభ్యులు నాయిని హరీష్, హరిదీప్ తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థికసాయం
## చేసిన యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్,,



శేరిలింగంపల్లి నియోజకవర్గం **ఆగస్టు 19 జనం రిపోర్టర్ :** 124 డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ ఫేస్ 1 కాలనీనికి చెందిన వాటర్ సప్లై లైన్ మాన్ గోవింద్ బహదూర్, తల్లి అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న డివిజన్ కార్పొరేటర్ శ్రీ దొడ్ల వెంకటేష్ గౌడ్, తనయుడు యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి డివిజి ట్రస్ట్ ద్వారా 5,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించి నివాళులర్పించి గోవింద్ కుటుంబానికి ధైర్యం చెప్పారు. బి.వెంకటేష్ గౌడ్, కుమార చారి, నరసింగరావు, రఘు, కృష్ణ గౌడ్, రాంరెడ్డి, యాదవ రెడ్డి, అంజి రెడ్డి, రాజు, కృష్ణయ్య, మనోహర్ తదితరులు నివాళులర్పించారు..

## అడిషనల్ ఎస్పీ కి రాఖీ కట్టిన
## ప్రభుత్వ ఆసుపత్రి పారిశుద్ధ్య కార్మికులు.

-వైద్య సిబ్బందికి రక్షణ కల్పించాలి.

-పెండింగ్ వేతనాలు చెల్లించాలి.

-పి.సురేష్ తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి.

-నిరసన రాఖీలు కట్టిన ఏఐటీయూసీ మెడికల్ కాంట్రాక్ట్ కార్మికులు.




ఆత్మకూర్ వనపర్తి జిల్లా **ఆగస్టు 19 జనం రిపోర్టర్ :** రక్షాబంధన్ పురస్కరించుకొని వైద్య రంగం సిబ్బందికి రక్షణ కల్పించాలని, ఆరు నెలల పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలని విజ్ఞప్తి చేస్తూ తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)ఆధ్వర్యంలో సోమవారం ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు వనపర్తి జిల్లా అదనపు ఎస్పి తేజావత్ రాందాస్ కి,ఆత్మకూరు సర్కిల్ ఇన్ స్పెక్టర్ శివకుమార్ కి,సబ్ ఇన్ స్పెక్టర్ వాకిటి నరేందర్ కి రాఖీలు కట్టారు. అనంతరం వారి సమస్యల పరిష్కారానికి ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన రాఖీలను ప్రజలకు కట్టారు.ఈ సందర్భంగా తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్ మాట్లాడుతూ కలకత్తాలో వైద్యురాలిపై ప్రజల ప్రాణాలకు ఊపిరి పోసి కాపాడే ఆసుపత్రిలోనే తీవ్రమైన లైంగికదాడికి గురై ప్రాణాలు వదలడం యావత్ భారతదేశానికే మాయని మచ్చ అని అన్నారు. నిర్భయ లాంటి కఠిన చట్టాలు ఎన్ని వచ్చిన మహిళలపై అఘాయిత్యాలు ఆగడం లేదని అన్నారు. పనిచేసే చోట మహిళలకు భద్రత కల్పించాలని జస్టిస్ శర్మ కమిషన్ సిఫారసులు చేసిన వాటిని అమలు చేయడంలో పాలకులు పూర్తిగా వైఫల్యం చెందారని మండిపడ్డారు. మహిళల రక్షణకు సమగ్ర రక్షణ కార్యాచరణ రూపొందించాలని డిమాండ్ చేశారు. ఆత్మకూర్ ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో పనిచేసే ఆసుపత్రి కార్మికులకు దాదాపు 6 నెలలుగా వేతనాలు లేక కార్మికులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని తక్షణమే వేతనాలు అందించే విధంగా వైద్య ఆరోగ్యశాఖ అధికారుల చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య కేంద్రం ఏఐటీయూసీ నాయకులు కార్మికులు ఎం.డి.సత్తార్, మైనోద్దీన్, పార్వతమ్మ,చెన్నమ్మ,మన్నెమ్మ, బాలకిష్టమ్మ, శైలజా తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ మత్తు వీడని కస్తూరిబాగాంధీ విద్యాలయం
## ప్రిన్సిపాల్ సిబ్బందిపై ఆగ్రహం చెందిన టిడిపి నేతలు..!




ఆమదాలవలస **ఆగస్టు 19 జనం రిపోర్టర్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు జరిగి మూడు నెలలు కావస్తున్నప్పటికీ మండలంలోని తాళ్లవలస వద్ద ఉన్న కేజీబీవీ పాఠశాల గోడపై జగనన్న అమ్మఒడి ప్రకటనను మాత్రం అలాగే ఉంచడం పై పలువురు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ ప్రమాణస్వీకారం చేసి విధ్యా వ్యవస్థలో మార్పులు ఎన్నో ప్రణాళికలు రూపొందిస్తున్నప్పటికి ఇక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది ఏమి పట్టనట్లు వ్యవహరిస్తుండడం పై పలువురు వారి తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శనివారం సాయంత్రం ఆ పాఠశాలలో నిర్వహించిన ఒక కార్యక్రమానికి ఎమ్మెల్యే కూన రవికుమార్ హాజరవుతున్న సమయంలో ముందుగా అక్కడకు చేరుకున్న టిడిపి కార్యకర్తలు అమ్మ ఒడి ప్రకటన గోడపై ఉండడం పట్ల అభ్యంతర వ్యక్తం చేస్తూ పాఠశాల సిబ్బంది దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో అప్రమత్తమైన కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపాల్ ఎమ్మెల్యే వస్తున్నారని చూస్తే అక్షింతలు తప్పదన్న భావనతో జగనన్న అమ్మఒడి పెయింటింగ్ పై తాత్కాలికంగా గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస్ రామానుజ ఫ్లెక్సీ ని అతికించి మూసి వేశారు. తల్లికి వందనంగా అమ్మఒడి నామకరణం చేసుకున్నప్పటికీ విద్యార్థులకు విద్యాబోధనలు గాసమాజ సంస్కరణలు తెలియజేస్తూ నూతన అధ్యయనాలను పాఠాలుగా చెప్పవలసిన ఉపాధ్యాయులు ఇటువంటి తప్పిదాలు చేయటం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు.



## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం



అమరచింత వనపర్తి జిల్లా **ఆగస్టు 19 జనం రిపోర్టర్ :** ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని వనపర్తి జిల్లా అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలో సోమవారం అమరచింత మండల ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.అందరు కలసి లూయిస్ టకురే జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఆయన చిత్రపటానికి సీనియర్ ఫోటోగ్రాఫర్స్ కొట్టం ప్రతాప్ రెడ్డి మహేందర్ పులమాలవేసి సీనియర్ ఫోటోగ్రాఫర్లకు శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ అధ్యక్షుడు కొట్టం ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ చాలామంది ఫోటోగ్రాఫర్స్ వృత్తిపరంగా కెమెరానే తన జీవితంగా భావించి మనుగడ సాగిస్తున్నాడని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఫోటోగ్రాఫర్లను చేతి వృత్తులుగా గుర్తించాలని ఫ్రోటోగ్రాఫర్స్ కు సంక్షేమ పథకాలు వర్తింప చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మహేందర్ జి , విజయ్, క్రాంతి, శ్రీధర్, రవి, శ్రావణ్ కుమార్, జగన్, కవి రాజు, అరుణ్, శేఖర్ మొదగు,ఫోటోగ్రాఫర్స్ మరియు వీడియో గ్రాఫర్స్ పాల్గొనడం జరిగింది.

## సమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స కు ఐదు ఫిర్యాదులు



రేపల్లె **ఆగస్టు 19 జనం రిపోర్టర్ :** ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కరించేందుకు ప్రభుత్వం గ్రీవెన్స్ ఏర్పాటు చేసిందని ఆర్డిఓ హెలా షా రాన్ అన్నారు సోమవారం స్థానిక రెవిన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయం రేపల్లె నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమము నిర్వహించడం జరిగినది. సదరు కార్య క్రమమునకు ఐదు ఫిర్యాదులు వచ్చినట్లు ఆమె తెలిపారు. వచ్చిన ఫిర్యాదులు 1. చెరుకుపల్లి మండలం ఆరంభాగ గ్రామమునకు చెందిన ఏమినేని వెంకటేశ్వర్లు అనువారు తను అగ్రిమెంట్ రూపేణ కొనుగోలు చేసిన ఇంటిని వేరొకరు వచ్చి దౌర్జన్యముగా తనను ఇంటి నుంచి గెంటివేసినారని కావున తన ఇల్లు తనకు ఇప్పించవలసిందిగా కోరుతూ ఒక అర్జీ 2. రేపల్లె మున్సిపాలిటీ నుండి రెండవ వార్డ్ గ్రామ ప్రజలు వారికి గల పంట భూములను పంట సాగు కొరకు సాగునీరు అందకుండా చేస్తున్నారని కావున వారి పంట పొలాలకు సాగునీరు అందించవలసిందిగా కోరుతూ ఒక అర్జీ 3. నగరం మండలం గుడివాడ గ్రామమునకు చెందిన గ్రామ ప్రజలు తమ పంట పొలాలకు సాగునీరు అందించవలసిందిగా కోరుతూ ఒక అర్జీ 4. నగరం మండలం అల్లపరు గ్రామమునకు చెందిన గుత్తికొండ జయంతి బాబు అనువారు తన పొలమును కొలిచి హద్దులు చూపించవలసిందిగా కోరుతూ ఒక అర్జీ 5. చెరుకుపల్లి మండలం కనకాల గ్రామమునకు చెందిన మహమ్మద్ ఖాసిం మనవారు పంచాయతీ బజారు నుంచి తమ పొలాలకు వెళ్ళు మార్గంలో అక్రమంగా నిర్మాణాలు జరిగి ఉన్న కారణంగా అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని తమ పొలం వెళ్లేందుకు బాట ఇప్పించాలని కోరారు ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ వచ్చిన ఫిర్యాదులను ఆయా శాఖలకు పంపి తక్షణమే పరిష్కారం అయ్యేలా చర్యలు చేపడతామని ఆమె తెలియజేశారు ఈ కార్యక్రమంలో డివిజన్ స్థాయి అధికారులు పాల్గొన్నారు

## దేవాలయ నిర్మాణానికి అర్థి క సహాయం



రేపల్లె **ఆగస్టు 19 జనం రిపోర్టర్ :** ప్రతిఒక్కరూ దైవభక్తి కలిగి ఉండాలని రాష్ట్ర రెవిన్యూ రిజిస్ట్రేషన్ స్టాంప్ శ్యకా మంత్రి. అనగాని సత్యప్రసాద్ సోదరుడు అనగా ని శివప్రసాద్ అన్నారు సోమవారం నియోజక వర్గంలోని చెరుకుపల్లి మండలం ఉప్పాలవారిపాలెం గ్రామంలో శ్రీ సీతారాముల ఆలయం శంకుస్థాపన చేసి ఆలయం నిర్మాణం కొరకు 50,000 ల రూపాయాలు విరాళం అందచేసిన శ్రీ అనగాని శివప్రసాద్ గారు మరియు తాతా ఏడుకొండలు, పుషాడపు కుమారస్వామి మరికొంతమంది కలిపి 55,000 ల రూపాయాలు గుడి కమిటీ వారికీ అందచేశారు.దేవాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ దేవాలయ నిర్మాణానికి అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు దాతలు ముందుకు రావాలన్నారు

## వంగవీటి రంగా విగ్రహ ఆవిష్కరణకు
## ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు ఆహ్వానం



కాకినాడ జిల్లా, జగ్గంపేట, **ఆగస్టు 19 జనం రిపోర్టర్ :** స్థానిక రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో రామచంద్రపురం మండలం దాక్షారామం సమీపంలో గల అన్నయ్య పేట గ్రామంలో ఈనెల 29వ తేదీ స్వర్గీయ వంగవీటి మోహన్ రంగ విగ్రహావిష్కరణ మహోత్సవానికి జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూను ఆహ్వానించిన రంగా ఆహ్వాన కమిటీ సభ్యులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాక్షారామ దగ్గరలో గల అన్నయ్య పేటలో ఈనెల 29వ తేదీ అందరివాడు మోహన్ రంగా విగ్రహం ఆవిష్కరిస్తున్నామని ఈ ఆవిష్కరణ మహోత్సవానికి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కు ఆహ్వానించేందుకు విచ్చేసామని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెమ్మిరెడ్డి దొరబాబు, వైస్ ఎంపీపీ శాఖాబాబి, కమిటీ సభ్యులు ఆకేటిసురేష్, తాడాల బుజ్జి, బొమ్మతుల దొరబాబు, పోలిశెట్టి కృష్ణ, ఎన్ బి ఎస్, ఉంగరాల మోజేష్, సంగిశెట్టి సుధా, పొట్టు పోతుల అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## నువ్వు నాకు రక్ష....నేను నీకు రక్ష

-జిల్లా వ్యాప్తంగా రక్షాబంధన్ వేడుకలు

-అన్నదమ్ములకు రాఖీలు కట్టిన సోదరీమణులు


-పలు చోట్ల ప్రజాప్రతినిధులు,నాయకులు, అధికారులకు



నర్వ **ఆగస్టు 19 జనం రిపోర్టర్ :** నారాయణపేట జిల్లా తో పాటు నర్వ మండల వ్యాప్తంగా రక్షాబంధన్ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నేను నీకు రక్ష......నువ్వు నాకు రక్ష...అంటూ అన్నదమ్ములకు అక్కాచెల్లెళ్లు రాఖీలు కట్టి ఆశీర్వదించారు.హిందు సంప్రదాయ పండుగల్లో అన్నా,చెల్లెళ్లు...అక్కా, తమ్ముళ్ల ప్రేమానురాగాలను చాటిచెప్పేది ఒక్క రాఖీ పండుగే. శ్రావణ మాసంలో వచ్చే పూర్ణిమను "శ్రావణ పూర్ణిమ" అంటారు.దీన్నే 'రాఖీ' లేఖ 'రక్షాబంధన్' పండుగగా పిలుస్తూ ఉంటారు. ఒకప్పుడు ఉత్తర, పశ్చిమ భారతదేశాలలో వైభవంగా జరుపుకునే ఈ పండుగను ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటున్నారు.పండుగ రోజు,అన్నాచెల్లెలు అక్కా తమ్ము డు ఇలా చిన్నా పెద్ద తారతామ్యం లేకుండా తమ ఆప్యాయతలను పంచుకుంటారు.రాఖీని కట్టుకున్న సోదరులు కానుకలతో తమ ప్రేమను చాటుతారు. సోదరసోదరీ భావమున్న ప్రతి ఒక్కరు ఒకరినొకరు కలుసుకొని రాఖీలు కట్టించుకుంటారు."నువ్వు నాకు రక్ష....నేను నీకు రక్ష" అనే నమ్మకాన్ని ఇచ్చిపుచ్చుకుంటారు.ఆయా చోట్ల ప్రజాప్రతినిధులు, నాయకులు,అధికారులకు వారి సోదరీమణులు,ఆయా శాఖల సిబ్బంది,మహిళా నాయకులు రాఖీలు కట్టారు. పాఠశాలల్లో విద్యార్థులు ఒకరికొకరు కట్టుకొని,స్వీట్లు తినిపించుకున్నారు.



## జగ్గంపేటలో అన్నా క్యాంటీన్ కు స్థల
## పరిశీలన చేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



కాకినాడ జిల్లా ,జగ్గంపేట , **ఆగస్టు 19 జనం రిపోర్టర్ :** కుటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మకంగా చేపట్టిన అన్నా క్యాంటీన్ ఆగస్టు 15వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ముఖ్య పట్టణాల్లో మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన సంగతి విధితమే .జగ్గంపేట నియోజకవర్గంలో జగ్గంపేట, కిర్లంపూడి మండలాలకు అన్నా క్యాంటీన్లు శాంక్షన్ అవటంతో సోమవారం జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ కాకినాడ అసిస్టెంట్ ఇంజనీర్ పబ్లిక్ అండ్ హెల్త్ బ్రహ్మ తేజ తో కలిసి గోకవరం రోడ్ లో గల పంచాయతీరాజ్ అతిథి గృహం సమీపంలో స్థలాన్ని పరిశీలించారు. ఈ స్థలంలో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేసేందుకు అన్ని విధాల సరిపోతుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, పంచాయతీ సెక్రెటరీ చిరంజీవి రాజు, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# సోదర. సోదరీమణుల బంధానికి నిదర్శనం రాఖీ పండుగ

రేపల్లె **ఆగస్టు 19 జనం రిపోర్టర్ :** సోదర సోదరీమణుల ఆప్యాయతకు అనురాగాలకు నిదర్శనం రాఖీ పండుగని వైఎస్ఆర్సిపి రేపల్లె నియోజకవర్గం నాయకులు నిజాంపట్నం ఎంపీటీసీ మోపిదేవి, హరినాథ్ బాబు అన్నారు సోమవారం రాఖీ పౌర్ణమి పురస్కరించుకొని వారి అక్కచే రక్షాబంధన్ కట్టించుకున్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ రక్ష అంటే రక్షించడం బంధన్ అంటే సూత్రం కట్టడం అన్న లేక తమ్ముడు విజయాలతో ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరుకుంటూ సోదరి కట్టే కంకణమే లిరాఖీలిసృష్టి లో ఎన్ని బంధాలు వున్న రక్తం పంచుకు పుట్టిన అన్నా చెల్లెళ్ళు, అక్కా తమ్ముళ్ల బంధం అందమైన అనుబంధం అంతులేని అనురాగం అపురూపమైన బంధం అమూల్యమైన మధురాతి బంధం తమ అక్కప్రియాతి ప్రియమైన సోదరుడు నిజాంపట్నం ఎంపీపీ మోపిదేవి వెంకట హరనాథ్ బాబు కు రాఖీ కడుతున్న అపురూప మైన ఘట్టం.ఇది ఏంతో విలువ కట్ట లేని ఒక అపురూపకానుక.

# బిజెపి ప్రభుత్వంలో మహిళలకు రక్షణ కరువైంది

## చట్టాన్ని చుట్టాలుగా మార్చుకుంటున్న నేరస్తులు




ఏలేశ్వరం, **ఆగస్టు 19 జనం రిపోర్టర్ :** దేశంలో బిజెపి మోడీ ప్రభుత్వం పాలనలో మహిళలకు రక్షణ ఉందదా ?అంటూ సిపిఐ ఎం ఎల్ వినోద్ మిశ్రా పార్టీ నాయకత్వంలో. ఏలేశ్వరం.బాలాజీ చౌక్ సెంటర్లో. కలకత్తాలో మెడికల్ కాలేజీలో మహిళ డాక్టర్ పై గ్యాంగ్ రేప్ దారుణ హత్య పై-ఏపీ రాష్ట్రంలో కాకినాడ జిల్లా ఏలేశ్వరం వై ఆర్ సి మర్రి వీడు కెనాల్ లో మొండెంతో ఉన్న మహిళా శవం సంఘ టనకు. నిరసనగా కార్యక్రమం నిర్వహించారు. భారతదేశంలో ప్రధానిగా మూడవసారి పరిపాలనచేస్తున్న బిజెపి మోడీ పాలనలో మహిళలకురక్షణలేకపోవడంతో దారుణంగా జరుగుతున్న మహిళలపై గ్యాంగ్ రేప్ హత్యలు.



దారుణంగా అవయవాలు లేకుండా నరికి చంపడం వంటి సంఘటనలు. దేశంలో వందల సంఖ్యకి చేరుతుందని. రేప్ హత్యలకు మోడీ ప్రభుత్వం బాధ్యత వహించాలని సిపిఐ ఎం ఎల్ వినోద్ మిశ్రా పార్టీ ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి కోసిరెడ్డి గణేశ్వరరావు విమర్శించారు కలకత్తాలో మెడికల్ కాలేజీలో 36 గంటలు వైద్యం లో డ్యూటీ చేసి అలిసిపోయి. రెస్ట్ కోసం. హాస్పటల్ స్పెషల్ రూమ్ లో. రెస్ట్ కి వెళ్లిన మహిళాడాక్టర్ ని గ్యాంగ్ రేప్ చిత్రహింసలకు గురి చేసి దారుణంగా చంపడం. జరిగితే పశ్చిమబెంగాల్ రాష్ట్ర ప్రభుత్వం ఉందా. మెడికల్ కాలేజీ హాస్పటల్ లో. పబ్లిక్ ఉంటారు సెక్యూరిటీ ఉంటంది. ఎందుకు ఎలా జరిగింది. పోలీస్ వాలంటరీ సంబంధించిన వ్యక్తులు ఈ గ్యాంగ్ రేప్ హత్యల లో ఉన్నారంటే ఇది ఒక పథకం ప్రకారమే జరిగి ఉంది. దీనికి పశ్చిమబెంగాల్ రాష్ట్ర సీఎం. కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో. కాకినాడ జిల్లా ఏలేశ్వరం వై ఆర్ సి .మర్రి వీడు.కెనాల్ లో 25 సంవత్సరాల మహిళ కాళ్లు చేతులు బుర్ర మొండెం శవమై ఉండడం చాలా ఆశ్చర్యంగా ఉంది మహిళలకు కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు రక్షణ విషయంలో విఫలం చెందుతున్నారు మోడీ.చంద్రబాబు .కూటమిప్రభుత్వం. బాధ్యత వహించాలి అంటూ సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రా పార్టీ ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి.కోసి రెడ్డి గణేశ్వరరావు అన్నారు. దేశం అంతా గతంలో. నిర్భయ సంఘటన చూశారు ప్రజలు. మళ్లీ మహిళా డాక్టర్ గ్యాంగ్ రేప్. హత్య. చూస్తున్నారు. భారతదేశంలో చట్టాలు నేరస్తులకు చుట్టాలుగా.మారిపో తున్నాయని. జరుగుతున్న రేప్ హత్యలకు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నైతిక బాధ్యత వహించాలని. సిపిఐ ఎంఎల్ ఆర్గనైజింగ్ కమిటీకార్యదర్శి కోసిరెడ్డి గణేశ్వరరావుబాలాజీ చౌక్ సెంటర్లో జరిగిన నిరసన కార్యక్రమం లో . అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రా అనుబం ధ ఆదివాసి గిరిజన దళితసంఘాలు నాయకులు నాగులపల్లి అర్జునుడు సోమల కుశల సావే కొమ్మయ్య బలువు చిన్నయ్య తీగల రాజారావు. నాని శెట్టి సత్తిబాబు. మాడెం బాబి. కందుల క్రాంతి కుమార్ పాల్గొన్నరు.

# అన్న క్యాంటీన్ లో పేదలకు అన్నదానం నిర్వహించిన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్



కాకినాడ జిల్లా, జగ్గంపేట,**ఆగస్టు 19 జనం రిపోర్టర్ :** ఈ స్థానిక కాకినాడ రోడ్ లో గల ఎన్టీఆర్ కాంస్య విగ్రహం వద్ద ప్రతి సోమవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ కు ఈ వారం ఆర్థిక సహాయం అందించిన ధాత జగ్గంపేట మండలం రామవరం గ్రామానికి చెందిన వత్సవాయ చిరంజీవి రాజు మనవడు అనిరుద్ వర్మ ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ ను ప్రారంభించి పేదలకు అన్నం వడ్డించిన కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం పేదల నోటి కాడ అన్నం లాగి అన్న క్యాంటీన్లు రద్దు చేసినందుకు నిరసనగా జగ్గంపేటలో గత సంవత్సరం 8 మాసాలుగా అన్నా క్యాంటీన్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం జగ్గంపేటలో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేసే వరకు దాతల సహకారంతో ఈ అన్నా క్యాంటీన్ కొనసాగుతుందని ఈ వారం చిరంజీవి రాజు మనవడు అనిరుద్ వర్మ ఆర్థిక సహాయంతో ఈ అన్న క్యాంటీన్లో పేదలకు అన్నదానం నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం,కొత్త కొండబాబు, నీలం శ్రీను, వత్సవాయి చిరంజీవి రాజు, రాయి సాయి, ఎండి కాజా, నాగిరెడ్డి అనిల్, అప్పాజీ, దార్ల నానాజీ,ప్రేమ స్వరూప్ బుజ్జి, వాన శెట్టి శ్రీను, వార్డ్ నెంబర్ చిన్ని, పుర్రె వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సురేఖకు జన్మదిన శుభాకాంక్షలు వెల్లువ



హసన్ పర్తి మండలం **ఆగస్టు 19 జనం రిపోర్టర్ :** వరంగల్ తూర్పు శాసనసభ్యురాలు, తెలంగాణ రాష్ట్ర మంత్రి కొండా సురేఖ జన్మదిన సందర్భంగా వరంగల్ రెవరెండ్,పాస్టర్ ఈసంపల్లి అబ్రహం,18 డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సందెల లాజర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం మంత్రి కొండ సురేఖకు జన్మదిన శుభాకాంక్షలు అభినందనలు తెలిపి షాలువారితో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పాస్టర్ ఈసంపల్లి అబ్రహం. మాట్లాడుతూ.మాట్లాడుతూ నిత్యం పేదల అభివృద్ధి కోసం మంత్రిపాటు పాటుప డుతున్నారని,పేదల కాలనీలకు ప్రత్యేక నిధులతో అభివృద్ధి చేస్తుందని. అలాగే తన పరిధిలో ఉన్న శాఖల్లో నిరంతరం అభివృద్ధి కి కృషి చేస్తున్నారని. రాబోయే కాలంలో ఆ దేవుడి ఆశీస్సులతోఆయురారోగ్యాలతో పేదలకు మరింత సేవా చేసేలా చల్లగా చూడాలని కోరారు.

# రక్షా బంధన్ ఎంతో పవిత్ర మైనది మంత్రి అనగాని



రేపల్లె **ఆగస్టు 19 జనం రిపోర్టర్ :** అన్నా చెల్లెళ్ళ .అక్క తమ్ముళ్లు ఆప్యాయత అనుబంధం సోదరా ప్రే మ కలిగి ఉండాలని రాష్ట్ర రెవిన్యూ రిజిస్ట్రేషన్ స్టాంప్ శాఖ మంత్రి అనగా ని సత్యప్రసాద్ అన్నారు సోమవారం తన సోదరీ మణులు హైదారాబాద్ లో ఉన్న కారణంగా అక్కడికి వెళ్లి పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ మంజుల డాక్టర్ కమల గర్లు చే రక్షా బంధన్ కట్టించు కున్నారు. ఈ సందర్భంగా వారికి బహుమతులు అందజేశారు



# కార్యాలయ దస్త్రాల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టండి.

-దస్త్రాలు ధగ్ధం, మాయం చేస్తే క్రిమినల్ కేసులు నమోదు...

-ఉద్యోగుల బదిలీలలో ప్రభుత్వ మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించండి...

-గ్రీవెన్స్ రీ ఓపెన్ కు ఆస్కారం లేకుండా చర్యలు తీసుకోండి..

-ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. సృజన





ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ,**ఆగస్టు 19 జనం రిపోర్టర్ :** ప్రభుత్వ కార్యాలయాలలో దస్త్రాల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని దస్త్రాలను ధగ్ధం చేసిన పాడుచేసిన సంబంధిత అధికారులపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని ఉద్యోగుల బదిలీలలో ప్రభుత్వ నిబంధలనలు ఖచ్చితంగా పాటించాలని గ్రీవెన్స్ రీ ఓపెన్ కు ఆస్కారం లేకుండా అర్జీలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా. జి. సృజన అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్ డా. జి. సృజన కలెక్టరేట్ లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల మదనపల్లి, తిరుపతి, పోలవరం తదితర ప్రభుత్వ కార్యాలయాలలో దస్త్రాల ధగ్ధం సంఘటనలు దృష్టిలో పెట్టుకొని జిల్లా అధికారులు మరింత అప్రమత్తతో కార్యాలయ పర్యవేక్షణ చేయాలన్నారు. కార్యాలయానికి సంబంధించిన దస్త్రాలు ధగ్ధం చేయడం చించడం, కనుమరుగు చేయడం వంటి సంఘటనలు జరిగినట్లు తన దృష్టికి వస్తే సంబంధిత శాఖల అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు శాఖ పరమైన కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ప్రతి కార్యాలయంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి రాత్రి గస్తీకి వాచ్ మెన్ ను నియమించుకోవాలన్నారు. కార్యాలయాలలో ఫైర్ సేఫ్టీ, విద్యుత్ సరఫరా పరికరాలపై ఆడిటింగ్ నిర్వహించి సంబంధిత అధికారుల నుండి ధ్రువీకరణ పత్రం పొందాలన్నారు.ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలకు సంబంధించి గడువు ముగిసేవరకు నిరీక్షించకుండ సంబంధిత ప్రతిపాదనలు ఉన్నతాధికారులకు సమర్పించి ఆమోదం పొందాలని బదిలీలకు జారీ చేసిన ప్రభుత్వ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలకు సంబంధించి స్వీకరించిన 24 గంటలలోపు లాగిన్ లో ఓపెన్ చేసి సంబంధిత క్షేత్రస్థాయి సిబ్బంది నుండి అర్జీలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అర్జీలకు శాశ్వత పరిష్కారం చూపడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని రీఓపెన్ కు ఆస్కారం లేకుండా చిత్తశుద్ధితో సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ విభాగాలలో న్యాయస్థానాల కేసులకు సంబంధించి కౌంటర్ దాఖలు చేసేందుకు అవసరమైన పూర్తి సమాచారంతో ముందస్తుగా దస్త్రాలను సమర్పించాలన్నారు. కార్యాలయాలలో కోర్ట్ కేసులకు సంబంధించి ప్రత్యేక రిజిస్టర్ లో నమోదు చేసుకొని చివరి నిమిషం వరకు వేచి ఉండకుండా దాఖలు చేసేందుకు వీలుగా సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. త్వరలో జిల్లాలో నిర్వహించనున్న రెవెన్యూ సదస్సుల నిర్వహణకు సంబంధించి ముందస్తు ప్రణాళికలను రూపొందించుకోవాలన్నారు. సదస్సులో నమోదయ్యే ప్రతి అర్జీని రిజిస్టర్ చేసి అప్లోడ్ చేయవలసి ఉంటుందన్నారు. సదస్సులపై క్షేత్రస్థాయి సిబ్బందికి పూర్తి అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డా.జి. సృజన సూచించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా 99 అర్జీలను స్వీకరించగా 39 అర్జీలు స్వయంగాను, 60 అర్జీలు ఆన్లైన్ ద్వారా స్వీకరించడం జరిగింది. ఇందులో రెవిన్యూ - 42, పోలీస్ - 14, మునిసిపల్ కార్పొరేషన్ - 13, డీఆర్డీఏ -4, పంచాయితీరాజ్- 3, కోపరేటివ్ - 3, వైద్య ఆరోగ్య శాఖ - 2, సర్వే సెటిల్మెంట్-2, మార్కెటింగ్ - 2 అర్జీలు, విద్యుత్ శాఖ, ఏపీఐఐసీ, ఏపీఎస్ఆర్టిసి, ఎన్టీఆర్ వైద్యసేవ, పౌర సరఫరాలు, విద్య, ఉన్నత విద్య, దేవాదాయ, అగ్నిమాపక, మత్స్య, మహిళా శిశు సంక్షేమం, గనులు, రోడ్డు భవనాలు, గ్రామీణ నీటి సరఫరా శాఖలకు చెందిన ఒక్కొక్క అర్జీని స్వీకరించడం జరిగింది.ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నిధి మీనా, అసిస్టెంట్ కలెక్టర్ శు భం కుమార్, డిఆర్వో వి. శ్రీనివాసరావు, డిప్యూటీ కలెక్టర్ ఇ. కిరణ్మయి, డ్వామా పీడీ జె. సునీత, డీటీసీ ఎం. పురేంద్ర, హౌసింగ్ పీడీ రజిని కుమారి, ఐసీడీఎస్ పీడీ జి. ఉమాదేవి, డీఎస్ఓ మోహన్ బాబు, ఉద్యాన అధికారి బాలాజీ కుమార్, సీవిల్ సప్లైస్ డిఎం వెంకటేశ్వర్లు, డీఐపీఆర్వో యు. సురేంద్రనాథ్, ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ జిల్లా కో-ఆర్డినేటర్ డా.జె. సుమన్, డీఎంహెచ్ఓ డా.ఎం. సుహాసిని, టీబి కంట్రోల్ అధికారిణి డా. ఉషారాణి, వివిధ శాఖలను చెందిన జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# సోమాలమ్మ ఆలయంలో పౌర్ణమి హోమం, మృత్యుంజయ ఆయుష్ హోమం నిర్వహించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ దంపతులు

## సోమాలమ్మ నగర్ గా ఆ ప్రాంతానికి నామకరణ చేసిన ఎమ్మెల్యే



కాకినాడ జిల్లా, జగ్గంపేట,**ఆగస్టు 19 జనం రిపోర్టర్ :** జగ్గంపేట హై స్కూల్ వద్ద వేంచేసి ఉన్న సోమలమ్మ అమ్మవారి ఆలయం వద్ద ఆలయ కమిటీ పెద్దలు పాలచర్ల నాగేంద్ర చౌదరి, ముమ్మిడివరపు లలిత్ బాబు ఆధ్వర్యంలో శ్రావణ పౌర్ణమి సందర్భంగా సోమాలమ్మ ఆలయంలో పౌర్ణమి హోమం, మృత్యుంజయ ఆయుష్ హోమం నిర్వహించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ దంపతులు, జ్యోతుల లక్ష్మీదేవి అనంతరం ఆ ప్రాంతానికి సోమాలమ్మ నగర్ గా నామకరణ చేసిన ఎమ్మెల్యే దంపతులు ఈ సందర్భంగా తేజో మూర్తుల బాబ్జి శర్మ మాట్లాడుతూ 20 17 సంవత్సరంలో అప్పటి శాసనసభ్యుడిగా ఉన్న జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా ఈ ఆలయ ప్రతిష్ట మహోత్సవం జరిగిందని ప్రతి పౌర్ణమి కి ఇక్కడ పౌర్ణమి హోమం నిర్వహిస్తున్నామని అదేవిధంగా జగ్గంపేట నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా అఖండ విజయం సాధించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ దీర్ఘాయుష్షునీ అమ్మవారి ప్రసాదించి వారికి ఆయురారోగ్యాలు ఇవ్వాలని నిర్వహించామని ఆయన చేతుల మీదుగా ఈ ప్రాంతానికి సోమలమ్మ నగర్ గా నామకరణ చేయడం జరిగిందని అన్నారు. అనంతరం ఆలయ కమిటీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ దంపతులను కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ సతీమణి లక్ష్మీదేవిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, జీను మణి బాబు, కొత్త కొండబాబు, రుచి హోటల్ నాగేంద్ర చౌదరి, ముమ్మిడివరపు లలిత్ బాబు, కిర్లంపూడి మాజీ ఎంపీపీ కంచుమర్తి రామలక్ష్మి, జంపన రవివర్మ, కింగం రమణ, గల్లా రాము, చింతల నాగేశ్వరరావు, గండేపూడి శ్రీధర్, అధిక సంఖ్యలో భక్తులు నాయకులు పాల్గొన్నారు..

# పెద్దపల్లి పట్టణంలోని ట్రాఫిక్ సమస్య, ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ సిగ్నల్, ఐ ల్యాండ్స్, సిసి కెమెరాల ఏర్పాటుకు ప్రధాన కూడాళ్ళ పరిశీలించిన సీపీ.....

-కమిషనరేట్ లో రోడ్డు ప్రమాదాల సంఖ్య తగ్గించడమే ప్రధాన లక్ష్యం...

-రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్....




రామగుండం **ఆగస్టు 19 జనం రిపోర్టర్ :** పెద్దపల్లి పట్టణంలో కూనరం క్రాస్ రోడ్, కమాన్ చౌరస్తా, అయ్యప్ప టెంపుల్ ఏరియా, బస్ స్టాండ్, మంథని ఫ్లై ఓవర్ చౌరస్తా లో వద్ద ట్రాఫిక్ సిగ్నల్ సిస్టం ఏర్పాటు, ట్రాఫిక్ సమస్య, ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ సిగ్నల్, ఐ ల్యాండ్స్, సిసి కెమెరాల ఏర్పాటుకు రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు, పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ట్రాఫిక్ సీఐ అనిల్ కుమార్, పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్ లతో కలిసి పరిశీలంచడం జరిగింది. ఈసందర్బంగా సీపీ మాట్లాడుతూ.జాతీయ రహదారుల సంబందించిన వారు, రెవిన్యూ, మున్సిపల్ శాఖ, పంచాయితీ రాజ్ రోడ్లు, ఆర్ అండ్ బి ,సంబంధిత గ్రామ పంచాయితీ అధికారులు పోలీస్ శాఖ వారు కలిసి కమిషనరేట్ లోని అన్ని రోడ్ల సమగ్ర సమాచారం, ఏ రోడ్డుపై ఎక్కడెక్కడ క్రాసింగ్స్, ఎక్కువ ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్ ప్రాంతాలను గుర్తించడం జరిగిందన్నారు. రామగుండం కమిషనరేట్ పరిధిలోని ప్రధాన పట్టణంల గుండా ఉన్న ప్రధాన రహదారిపై అధికవాహనాల రాకపోకలు ,రద్దీ కారణంగా జరుగుతున్న ప్రమాదాలను దృష్టిలో



పెట్టుకొని పోలీస్ శాఖ ట్రాఫిక్ సిగ్నల్స్ ను, ఐల్యాండ్స్, సిసి కెమెరాల ఏర్పాటు చేయడానికి నిర్ణయించింది. దానిలో భాగంగా ముఖ్య మైన ప్రధాన కూడాళ్ళ ను ముందుగా గుర్తించి ,ప్రధాన రహదారి పై ఈ సిగ్నల్స్ ఏర్పాటు వలన ప్రమాదాలు జరగడం తగ్గుతుంది ట్రాఫిక్ రేగ్యులైజేషణ్, ట్రాఫిక్ మేనేజ్మెంట్ కు ఉపయోగపడుతుంది అని అన్నారు. ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు వలన ప్రమాదాల నివారణ, అధిక వేగంగా ప్రయాణం చేసేవారిని నియంత్రణ చేయవచ్చు అన్నారు. ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు తో ప్రమాదాలు తగ్గుముఖం పడుతాయి.ట్రాఫిక్ సమస్యలు తీరుతాయి అన్నారు. ముఖ్యంగా జాతీయ రహదారులపై వేగాన్ని నియంత్రించడానికి అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది .జాతీయ రహదారులపై స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేసే అవకాశం లేదని, అందువల్ల దానికి ప్రత్యామ్నాయంగా తీసుకోవాల్సిన చర్యలను , స్పీడ్ బ్రేకర్స్, యాక్సిడెంట్స్ ప్రోన్ ఏరియాల వద్ద హెచ్చరికలు, సూచనలు చేసే బోర్డులను రేడియం స్టిక్కరింగ్ తో ఏర్పాటు చేయడం జరుగుతుంది అని తెలిపారు.

# గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం...



కాకినాడ జిల్లా, జగ్గంపేట, **ఆగస్టు 19 జనం రిపోర్టర్ :** జగ్గంపేటలోని గోకవరం రోడ్డులోని ఉన్న మోడల్ డిగ్రీ కళాశాల సమీపంలో ఉన్నటువంటి పోలవరం కాలవలో గుర్తుతెలియని మృతదేహం లభ్యమైనట్లు జగ్గంపేట ఎస్ఐ టి.రఘునాథరావు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి ఎస్ఐ రఘునాథరావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గోకవరం రోడ్డు పోలవరం కాలువలో పురుషుని మృతదేహం తేలియాడుతున్నట్లు సమాచారం. పోలీసులకు సమాచారం రావడంతో ఎస్ఐ రఘునాథరావు సిబ్బందితో సంఘటన స్థలానికి వెళ్లి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతునికి సుమారు 35 నుంచి 40 సంవత్సరాలు వయసు ఉంటుందని అంచనా వేశారు.. మృతుడు నలుపు రంగులో ఉన్నట్లు తెలిపారు. మృతదేహాన్ని పరిశీలించి, మృతుడి వివరాలను గుర్తుపట్టినట్లయితే సెల్ 9440796569 నెంబర్ ద్వారా జగ్గంపేట పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై రఘునాథరావు కోరారు

# తెలుగు భాషా దినోత్సవ సంబరాలలో ఆర్టీసీ కండక్టర్ రహీమ్ సాహెబ్ కు పురస్కార ప్రదానం.



పొన్నూరు**ఆగస్టు 19 జనం రిపోర్టర్ :** బి. ఆర్. అంబేద్కర్ కొనసీమ జిల్లా, అమలాపురం లోని కలెక్టరేట్ ఎదురుగా ఉన్న అంబేద్కర్ కమ్యూనిటి భవనంలో అంతర్జాతీయ ఐ ఎస్ ఓ గుర్తింపు పొందిన శ్రీశ్రీ కళావేదిక ముందస్తుగా నిర్వహించిన తెలుగు భాషా దినోత్సవ సంబరాలలో భాగంగా ఏర్పాటు చేసిన 138 వ జాతీయ శతాధిక కవిసమ్మేళనం లో పొన్నూరు కి చెందిన కవి, రచయిత, ఆర్టీసీ కండక్టర్, కవి మిత్ర,సాహిత్యరత్న, ఆశుకవి షేక్ రహీమ్ సాహెబ్ రచించిన" అక్షరమే అభిమతం" అను శీర్షికతో కవితాగానం చేసినందులకు గాను సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కత్తిమండ ప్రతాప్, సంస్థ జాతీయ అధ్యక్షురాలు రమావతి, సంస్థ జాతీయ ఆర్గనైజింగ్ కార్యదర్శి మాకే నాగార్జున సత్యన్నారాయణ, డా. పార్థసారథి, జాతీయ ప్రధాన కార్యదర్శి, సంస్థ జాతీయ అధ్యక్షురాలు శ్రీమతి జి. ఈశ్వరి భూషణం, సంస్థ జాతీయ మహిళా అధ్యక్షురాలు చిట్టి లలిత, సంస్థ జాతీయ, రాష్ట్ర, కోనసీమ జిల్లా కార్యవర్గ సభ్యులు మరియు పలు రాష్ట్రాల నుంచి విచ్చేసిన తెలుగు సాహితివేత్తలు, కవులు, కవయిత్రులు పాల్గొని, పురస్కార గ్రహీతను అభినందించారు.

# తాడిచెట్టు పై నుండి పడి గీత కార్మికుడు మృతి



హసన్ పర్తి మండలం **ఆగస్టు 19 జనం రిపోర్టర్ :** హసన్ పర్తి మండలంలోని జయగిరి గ్రామానికి చెందిన జనగాని సదానందం వయసు 59 సంవత్సరాలు అనే గీత కార్మికుడు తాడిచెట్టు పైనుంచి పడి మృతి చెందాడు స్థానికుల కథనం ప్రకారం జయగిరి గ్రామానికి చెందిన సదానందం కు ఒక కొడుకు, ఒక బిడ్డ, ఈ మధ్యనే భార్య కూడా చనిపోయింది, సదానందం సోమవారం ఉదయం ఏడు గంటల ప్రాంతాన రోజువారి మాదిరిగానే తాడిచెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు తాడిచెట్టు పై నుండి జారిపడి అక్కడికక్కడే మృతి చెందాడు రక్షాబంధన్ రోజు నాడే ఈ సంఘటన జరగడంతో సదానందం మృతితో కుటుంబ సభ్యులు, గ్రామంలో విషాద ఛాయలు అమ్ముకున్నాయి

# నెల్లూరు దివ్యాంగుల ట్రైసైకిళ్ళ తయారీ కర్మాగారాన్ని మూసివేయవద్దు... షేక్ కాలేషా.



పొదిలి **ఆగస్టు 19 జనం రిపోర్టర్ :** నెల్లూరు కలెక్టర్ కార్యాలయంలోని తిక్కన్న ప్రాంగణంలో జరుగుతున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో డి.ఆర్.ఓ. లవన్న గారిని కలిసి ఏపీ దివ్యాంగుల కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ . కుమార్ రాజా, నాగభూషణం ల మీద చర్యలు తీసుకోవాలని కోరిన నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్ కాలేషా గారు..

## వివరాలలోకి వెళితే...

ఆంధ్రప్రదేశ్ విభిన్న ప్రతిభావంతులు మరియు వయోవృద్ధుల సహాయ సంస్థ (టి. సి. పి. సి) ద్వారా తయారవుతున్న ట్రై సైకిళ్లను గత సంవత్సరం నుండి నిలిపివేసి అర్హులైన దివ్యాంగులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న నెల్లూరు జిల్లా దివ్యాంగుల కార్పొరేషన్ అధికారి నాగభూషణం మీద విచారించి చర్యలు తీసుకోమని కోరుకుంటున్నాము. గత కొన్ని సంవత్సరాల క్రితం ఇక్కడ ట్రైసైకిళ్ల తయారీకి విడిభాగాలు సరఫరా చేస్తామని మయూర్ అసోసియేట్స్ హైదరాబాద్ వారు టెండర్ లో పాల్గొని అర్హత పొంది ఉన్నారు. వారితో విడిభాగాలను తెప్పించుకొని కొన్ని నెలలు ట్రై సైకిళ్లను తయారుచేసి సుదూర ప్రాంతాల నుండి వచ్చే అర్హులైన దివ్యాంగులకు అందజేయడం జరుగుతుండేది. కానీ కాలక్రమేణా కాసుల కక్కుర్తికి అలవాటు పడి దివ్యాంగుల అభివృద్ధిని మరియు సంక్షేమాన్ని గాలికి వదిలేసి ట్రై సైకిళ్ల తయారీని సంవత్సర కాలంగా నిలుపుదల చేశారు. ఈ విషయాన్ని ఆంధ్ర ప్రదేశ్ దివ్యాంగుల కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ %వీ.ూ%. కుమార్ రాజా గారి దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోవడం లేదు. ఎప్పటికప్పుడు దివ్యాంగుల కార్పొరేషన్ జిల్లా మేనేజర్ మరియు అసిస్టెంట్ డైరెక్టర్ గారి దృష్టికి తీసుకువెళ్లిన ఫలితం లేకపోవడంతో గత ప్రభుత్వంలో పలుమార్లు స్పందనలో కూడా ఫిర్యాదు చేయడం జరిగింది. కానీ నేటికీ చర్యలు లేవు. అసలే దివ్యాంగులు నడవలేక, కనపడక, వినపడక ఎవరో ఒకరి సాయంతో కార్యాలయాలకు రావటం ట్రై సైకిళ్లు లేవు అని చెప్పటం నిత్యం జరుగుతూనే ఉంది. నాగభూషణం గారు ఒక అడుగు ముందుకు వేసి దివ్యాంగుల పట్ల చులకన భావంతో నిర్లక్ష్య పూరితంగా వ్యవహరిస్తున్నారు. దీని మీద చర్యలు తీసుకోవటానికి ప్రస్తుతం శాశ్వత అసిస్టెంట్ డైరెక్టర్ గారు లేకపోవడం కూడా దివ్యాంగులకు శాపమే అయింది. కనుక తమరైన పై విషయాలన్నింటినీ సమగ్రంగా పరిశీలించి దివ్యాంగుల ట్రైసైకిళ్ళ తయారీని పునః ప్రారంభించి దివ్యాంగుల అభివృద్ధికి చర్యలు తీసుకొని దివ్యాంగుల పట్ల చులకనగా మరియు నిర్లక్ష్య పూరితంగా వ్యవహరిస్తున్న నాగభూషణం మీద శాఖా పరమైన చర్యలు తీసుకొని ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి నిత్యం ట్రై సైకిళ్లు తయారయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరటం జరిగింది. ఈ కార్యక్రమంలో కూనపరెడ్డి. అరుణ, . రాములమ్మ, షేక్. రజియా, వినయ్, అనిల్, ఓ .సాంబ తదితరులు కలిసిన వారిలో ఉన్నారు.

# విజ్ఞానం, వికాసం సంతోషంగా సాగాలి.

## విజ్ఞాన్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య.

పొన్నూరు **ఆగస్టు 19 జనం రిపోర్టర్ :** విద్యార్థుల్లో విజ్ఞానం, వికాసం, చదువు, అభివృద్ధి అనేది సంతోషంగా జరగాల్సిన ప్రక్రియని విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య పేర్కొన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి మండలం దేశ్ముఖి గ్రామంలోని రామోజీ ఫిల్మ్ సిటీ వద్ద గల విజ్ఞాన్స్ యూనివర్సిటీ ఆఫ్ క్యాంపస్ హైదరాబాద్‌లో సోమవారం నుంచి బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థులకు తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హాజరయ్యారు. సభకు ముఖ్య అతిథిగా హాజరైన విజ్ఞాన్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ అన్ని కేంద్ర ప్రభుత్వ అనుమతులతో ఈ సంవత్సరమే నూతనంగా ప్రారంభించిన విజ్ఞాన్స్ యూనివర్సిటీ హైదరాబాద్ ఆఫ్ క్యాంపస్‌లో విద్యార్థులను చేర్పించిన తల్లిదండ్రులకు ధన్యవాదాలు, విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. హైదరాబాద్‌లో ఇప్పుడే కొత్తగా ప్రారంభించామని తల్లిదండ్రులు ఎవరూ కూడా ఆందోళన చెందవద్దని, మీ పిల్లలను సంపూర్ణంగా తీర్చిదిద్దటంతో పాటు జీవితంలో ఉన్నత స్థానాలు అధిరోహించి, మంచి ఉద్యోగాలు సాధించేలా కృషి చేస్తామని హామీనిచ్చారు. ఈ సందర్భంగా ఇప్పటికే గుంటూరులో విజ్ఞాన్స్ యూనివర్సిటీ ప్రత్యేకంగా నిర్వహిస్తున్న పంచసూత్రాల (1.ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్, 2.ప్లానింగ్, ట్రైనింగ్, కమ్యూనికేషన్ సిస్టమ్, 3.కౌన్సిలింగ్ సిస్టమ్, 4.సీఆర్‌టీ తరగతులు, 5.బోధన పద్ధతి) వల్లే తమ దగ్గర చదివిన విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థానాలను అధిరోహిస్తున్నారని పేర్కొన్నారు. తల్లిదండ్రులందరూ మీ పిల్లలను బాగా ప్రోత్సహించినట్లైతే వారు



ఆరోగ్యంగా, మానసికంగా, సర్వతోముఖంగా అభివృద్ధి చెందుతారని తెలియజేసారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఫిజికల్ ఫిట్‌నెస్‌కు క్రెడిట్స్‌ను అందిస్తున్నామని వెల్లడించారు. విద్యార్థులందరూ చదువులో మాత్రమే కాకుండా సాంస్కృతిక, సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటేనే మంచి ప్రొఫైల్ డెవలప్ అవుతుందని వారిలో కమ్యూనికేషన్, టీమ్ స్పిరిట్ పెంచడానికి యూనివర్సిటీలో ఎప్పుడూ ఏదో ఒక ఈవెంట్స్‌ను నిర్వహిస్తామని తెలియజేసారు. ఈ సందర్భంగా విద్యార్థుల్ని పరిపూర్ణంగా తీర్చిదిద్దటానికి అవసరమైనటువంటి సలహాలు, సూచనలు అందించటానికి రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్ శ్రీమతి పూనం మాలకొండయ్యగారిని ఆఫ్ క్యాంపస్ అడ్వైజర్‌గా నియమించినట్లు తెలియజేసారు. విజ్ఞాన్స్ విద్యాసంస్థల వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ ఇప్పటివరకు విద్యార్థులు పరీక్షలు రాయడానికే మాత్రమే ప్రిపేర్ అయ్యింటారని, ఇప్పటినుంచి మాత్రం జీవితంలో నెగ్గడానికి ప్రిపేర్ అవ్వాలని పిలుపునిచ్చారు. తమ యూనివర్సిటీలో చదువుకున్న విద్యార్థులలో 90 శాతం మంది పిల్లలకు మల్టీనేషనల్ కంపెనీలలో ఉద్యోగాలు వచ్చాయని అన్నారు. తమ యూనివర్సిటీలో కౌన్సిలింగ్ సిస్టంద్వారా ప్రతి 20 మంది విద్యార్థులకు ఒక అధ్యాపకుడిని నియమిస్తామని చెప్పారు. దీని ద్వారా విద్యార్థులను ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తూ విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికితీసి వారి అభ్యున్నతికి, పరిపూర్ణ వ్యక్తిత్వ నిర్మాణానికి తోడ్పడుతామన్నారు. తమ యూనివర్సిటీలో పనిచేసే అధ్యాపకులు ప్రస్తుతం అందుబాటులో ఉన్న టెక్నాలజీలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవడం వలన నూటికి నూరు శాతం ఫలితాలను సాధిస్తున్నామన్నారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల వైస్ చైర్‌పర్సన్ బోయపాటి రుద్రమదేవి, విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్



డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, తల్లిదండ్రులు, అధ్యాపక సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వికారాబాద్ పట్టణ ప్రజలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపిన వికారాబాద్ టౌన్ సిఐ నాగరాజు..!!



వికారాబాద్ జిల్లా **ఆగస్టు 19 జనం రిపోర్టర్ :** రాఖీ పౌర్ణమి పండగ శుభ సందర్భంగా వికారాబాద్ టౌన్ సిఐ నాగరాజుకు సోదరి రాఖీ కట్టి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోదరీ సోదరీమణులకు ప్రతి కగా నిలచిన ఈ పండుగ రక్షబంధన్ పండగ అన్నారు. వికారాబాద్ పట్టణం మరియు మండల ప్రజలందరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలుఅని అన్నారు.వికారాబాద్ మండల పరిధిలోని సోదరీ సోదరీమణులంతా రాఖీ పౌర్ణమి శుభ సందర్భంగా గ్రామాలకు వెళ్లే వారంతా ఇంటికి తాళాలు వేసి ఇంటిని జాగ్రత్తగా ఇంటిలో ఉన్న సామాన్లన్నీ భద్రపరచుకొని గ్రామాలకు వెళ్ళవలెను గ్రామాలలోని ఎవరికైనా ఎలాంటి ఇబ్బందులు కలిగిన 100 నంబర్ పోలీస్ స్టేషన్కు సమాచారం ఇవ్వగలరని సిఐ నాగరాజు తెలిపారు. ఈరోజు నుండి వారం రోజుల వరకు గ్రామాలలో పోలీస్ సిబ్బంది పర్యటిస్తారు ఎలాంటి ఇబ్బందులు లేకుండా భయభ్రాంతులకు గురికాకుండా వికారాబాద్ పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇచ్చినట్లయితే గ్రామాలలో పోలీస్ బంధ భక్తులు నిర్వహిస్తామని ఆయన అన్నారు.

## హసన్ పర్తి సీఐ చేరాలకు ఆత్మీయ సత్కారం




హసన్ పర్తి మండలం **ఆగస్టు 19 జనం రిపోర్టర్ :** పాలకుర్తి నుండి బదిలీపై హసన్ పర్తి పోలీస్ స్టేషన్లో నూతనంగా ఇటీవలే పదవి భాధ్యతలు స్వీకరించిన సీఐ వి.చేరాలుని ఈరోజు మర్యాదపూర్వకంగా కలిసి రాఖీ పౌర్ణమి శుభకాంక్షలు తెలియజేసి,పూల మొక్క ఇచ్చి స్వాగతం పలికి శాలువాతో ఘనంగా ఆత్మీయంగా సన్మానం చేయడం జరిగింది ఈకార్యక్రమంలో చాతల్ల సదానందం స్వేరో రాష్ట్ర కన్వీనర్ ప్రగతిశీల తల్లితండ్రుల సంఘం (పిపిఎల్)–స్వేరోస్ నెట్ వర్క్ ,పెంబర్తి గ్రామ మాజీ సర్పంచ్ జోరుక పూల,మాజీ వార్డు సభ్యులు బలగాని రవీందర్ గౌడ్ , అనంతరం సిఐ చేరాలు మాట్లాడుతూ శాంతిభద్రతలు ఎక్కడ లోపించకుండ ప్రజలరక్షణే ద్వేయంగా పనిచేస్తాను ముఖ్యంగా యువత గంజాయి,మత్తు పదార్థాలు తీసుకొని,చెడు అలవాట్లకు లోనూ కాకుండా తగు జాగ్రత్తలు తీసుకొని వారిని మంచి దారిలోనే నడిచేటట్లు చేస్తా నని జీవితంలో ఉన్నత స్థాయిలో ఉండటానికి కృషిచేస్తానని అన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పరీక్షలపై కాషాయ ముద్ర: జక్కా రవీంద్రనాథ్



పొన్నూరు **ఆగస్టు 19 జనం రిపోర్టర్ :** రాజ్యాంగ స్ఫూర్తిని కాలరాస్తూ, ప్రతిభావంతుల ఆకాంక్షలకు తిలోదకాలిస్తూ గత దశాబ్ద కాలంగా అన్ని కేంద్ర ప్రభుత్వ పరీక్షలలో చేపట్టిన కాషాయ నియామకాల పై చర్యలు తీసుకోవాలని పొన్నూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జక్కా రవీంద్రనాథ్ డిమాండ్ చేసారు. దేశవ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీని లేటరల్ పద్ధతిలో నియామకాలు చేపట్టే ప్రక్రియను ఖండిస్తూ సోమవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో జక్కా రవీంద్రనాథ్ మాట్లాడారు. బిజెపి పాలనలో ఓ వైపు ప్రభుత్వ రంగ సంస్థల మనుగడ ప్రశ్నర్ధకంగా మారగా, మరోవైపు ప్రభుత్వ నియామకాల ఎంపిక యూపీఎస్సీ నుంచి కాకుండా ఆర్.ఎస్.ఎస్ ద్వారా చేపట్టటం రాజ్యాంగ విలువలకు పాతరవేయటమే అని, అన్ని ప్రాధాన్య పోస్టులను సాధారణ భర్తీ పద్ధతిలో కాకుండా ప్రత్యేక నోటిఫికేషన్ ఇచ్చి లేటరల్ ఎంట్రీ ద్వారా తమకు అనుకూలంగా ఉన్న కాషాయ మూకలను ఎంపిక చేయటం భారత తిరోగమనానికి నాంది పలకటమే అని, గత దశాబ్ద కాలంగా జరిగిన అన్ని నియామకాల పై ఆర్.ఎస్.ఎస్ ప్రభావం ఉందని, నీట్ మరియు ఇతర ఎంట్రన్స్ పరీక్షల పేపర్ లీకులు కూడా ఉత్తరాది వారికి మేలు చేకూర్చేందుకే అని, కావున ఈ దశాబ్ద కాలంలో జరిగిన అన్ని యూపీఎస్సీ నియమాలపై విచారణ జరిపి ప్రతిభావంతులకు జరిగిన అన్యాయాన్ని బహిర్గతం చేసి, వారికి న్యాయం చేయాలని కోరారు.

## అట్టడుగు ప్రజలకు స్వాతంత్ర్య ఫలాలు అందలేదు...!!

### -మతోన్మాదుల చెర నుండి రాజ్యాంగాన్ని రక్షించుకోవాలి.!!

### -కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు జానవెస్లీ..!!




వికారాబాద్ జిల్లా **ఆగస్టు 19 జనం రిపోర్టర్ :** 78ఏళ్ల తర్వాత కూడా ఆ స్వాతంత్ర్య ఫలాలు అట్టడుగు ప్రజలకు అందలేదని కార్పొరేట్లకు బడా పెట్టుబడిదారులకు పాలకవర్గాలు ఎర్రతివాచి పరిచి అట్టడుగు ప్రజలకు అన్యాయం చేస్తున్నాయని, స్వాతంత్ర ఫలాల సంరక్షణ కోసం దేశంలో ధర్మ యుద్ధం చేయటానికి యువతరం నడుంబిగించాలని కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు జానవెస్లీ పిలుపునిచ్చారు సోమవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో 78 ఏళ్ల స్వాతంత్రం రాజ్యాంగ ఎదుర్కొంటున్న సవాళ్లు అనే అంశంపై కెవిపిఎస్ ఆధ్వర్యంలో సిఐటియు ఆఫీస్ లో సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ జిల్లా సదస్సు కెవిపిఎస్ జిల్లా నాయకులు ఉప్పలి మల్కయ్య అధ్యక్షత జరిగింది.ప్రధాన వక్తగా పాల్గొన్న కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు జానవెస్లీ మాట్లాడుతూ భారతదేశం ప్రపంచ ఆకలి సూచికలో 111వ స్థానానికి చేరిందన్నారు . 40 కోట్ల నిరుద్యోగ సైన్యం పెరిగిందని,46కోట్ల మంది ప్రజలు దారిద్ర రేఖకు దిగువన నివసిస్తున్నారని చెప్పారు మరోవైపు 169 మంది శతకోటీశ్వరులు ఎదిగి ఆధాని ప్రపంచంలో నెంబర్ 2 కుబేరుడుగా అయ్యాడని చెప్పారు.40 శాతం మంది ప్రజల ఆస్తి ఒక శాతం చేతుల్లో మగ్గుతుందని ఈ ఆర్థిక అంతరాలు పెరుగుతున్న తీరు దేశాన్ని మరింత దిగజార్చే వైపు నడిపిస్తుందన్నారు సామాజికంగా కుల వివక్ష అంటరానితనం నేటికీ కొనసాగుతుందన్నారు దళితులపై దాడులు దౌర్జన్యాలు పెట్రేగిపోతున్నాయని బిజెపి పాలిత రాష్ట్రాల్లో దళితులు మహిళలు మైనారిటీలపై 300 రెట్లు పెరిగాయన్నారు. దళితుల హత్యల్లో బిజెపి పాలిత యూపీ ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు మహిళలపై గ్యాంగ్ రేప్ లో మధ్యప్రదేశ్ ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు.సామాజిక ఆర్థిక అంతరాలను తొలగించకపోతే దేశంలో మరో స్వాతంత్ర్య పోరాటానికి యువతరం నడుం బిగించాలన్నారు. మతోన్మాదుల చెర నుండి భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఆసన్నమైందన్నారు రాజ్యాంగ మూల స్తంభాలైన ప్రజాస్వామ్యం ఫెడరలిజం లౌకికతత్వం సామాజిక న్యాయాలను బిజెపి వాటి పునాదుల నుండి పెకిలిస్తుందన్నారు. బంగ్లాదేశ్ లో జరుగుతున్న పరిణామాలను పరిశీలించినప్పుడు మెజారిటీ మతోన్మాద అధిపత్యం ఎక్కడ ఉంటే అక్కడ మైనార్టీలపై దాడులు జరుగుతున్నాయని చెప్పారు. బంగ్లాదేశ్ లో హిందువులపై మెజారిటీ మతోన్మాదులుగా ఉన్న ముస్లింలు దాడులు చేస్తున్నారని ఈ దాడులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు.కానీ భారతదేశంలోనే మణిపూర్ లో ఇద్దరు గిరిజన యువతులను నగ్నంగా ఊరేగింపు చేసినప్పుడు ఈ రోజు గొంతు చించుకుంటున్న మతోన్మాదులు ఆనాడు ఎందుకు నోరు విప్పలేదని విమర్శించారు.మతోన్మాదం ఏ దేశంలో ఉన్న ప్రమాదమేనని దాన్ని భారత రాజ్యాంగం అంగీకరించదన్నారు మతసామరస్యం లౌకిక విలువల పరిరక్షణ కోసం భారతదేశ సమైక్యత సమగ్రతల కోసం యువతరం మతోన్మాదుల దుష్ప్రభావాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు . మహిపాల్, నాయకులు సుదర్శన్, .లాలు, నవీన్ . నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ని కలిసిన చాతల్ల వేణుగోపాల్




హసన్ పర్తి మండలం **ఆగస్టు 19 జనం రిపోర్టర్ :** ఉమ్మడి వరంగల్ పర్యటనకు వచ్చిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించిన ఆర్ఎస్పి టీం జిల్లా ఇన్చార్జి చాతల్ల వేణుగోపాల్.బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి, కార్యకర్తలు తదితరులు ఉన్నారు

## రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించిన ఆర్ఓ.




పొన్నూరు **ఆగస్టు 19 జనం రిపోర్టర్ :** ప్రతీ సంవత్సరం ఎన్నికల కమీషన్ వారు నిర్వహించు ప్రత్యేక సంక్షిప్త సవరణను ది.01-01-2025 తేదీ ప్రాతిపదికగా స్పెషల్ సమ్మరీ రివిజన్ ( ఎస్ ఎస్ ఆర్) 2025 షెడ్యూలు ను విడుదలకు సంబంధించి పొన్నూరు అసెంబ్లీ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సోమవారం పొన్నూరు తహసిల్దార్ కార్యాలయంలో నియోజకవర్గ ఓటర్ల నమోదు అధికారి హరిహరనాథ్ సమావేశం నిర్వహించారు షెడ్యూల్ అనుసరించి ఈనెల 20 తారీకు నుండి బిఎల్ఓ లు ఇంటింటి సర్వే తో నిర్వహిస్తారని తెలిపారు. 29 10 2024 న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురించడం జరుగునని, సదరు ముసాయిదా జాబితా పై ఏమైనా అభ్యంతరములు వున్నచో క్లెయిమ్స్ అబ్జెక్షన్స్ 28-11-2024 తేదీ లోపు దాఖలు చేయ వచ్చునని ఎన్నికల అధికారి హరిహరనాథ్ పేర్కొన్నారు. క్లైములను ది.24-12-2024 లోపు పరిష్కరించి, ది.06-01-2025న తుది ఓటర్ల జాబితా ప్రచురించడం జరుగునని ఆయన తెలిపారు. రాజకీయ పార్టీల వారికి ఏదేని సందేహములు వున్నచో తనని ఎప్పుడైనా సంప్రదించ గలరని సమావేశముల ఆయన ప్రతినిధులకు తెలిపారు సూచించారు. కార్యక్రమంలో ఎలక్షన్ తహసిల్దార్ ఫణి కుమార్, డిటి ప్రశాంతి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రత్యేక రాఖీ పౌర్ణమి





శ్రీకాకుళం రూరల్ మండలం **ఆగస్టు 19 జనం రిపోర్టర్ :** ఆమదాలవలస మున్సిపాలిటీ లో ఈరోజు ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు నిర్వహించారు అక్కచెల్లెమ్మల వారి సోదరులు రక్షాబంధన్ సందర్భంగా చేతికి రాఖీ కట్టి బొట్టుపెట్టి హారతి ఇచ్చి తల్లిదండ్రుల నుంచి తమకు సంక్రమించిన అనురాగాలు ఆప్యాయతలను పంచుకున్నారు తోబుట్టువులనుఆదరించడం అన్నదమ్ముల బాధ్యత అని తెలియజేసే విధంగా ఈ పండును జరుపుకొని ఇంటికి వచ్చిన తోబుట్టువులకు కానుకలు అందజేశారు.అలాగే తల్లిదండ్రుల తర్వాత అన్నదమ్ములు అన్ని తానై నిలవాలని నిదర్శనమే రాఖీ పౌర్ణమి అని జరుపుకుంటారు

## మండల మహిళా సమాఖ్యలో రాఖీ పండగ



ఆమదాలవలస. **ఆగస్టు 19 జనం రిపోర్టర్ :** మండల మహిళా సమాఖ్యలో మహిళా సంఘాల ప్రతినిధులు సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులకు రక్షాబంధన్ సందర్భంగా రాఖీలు కట్టి సందడి చేశారు. మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు తమ్మినేని ధనలక్ష్మి స్వయంగా ఏ.పి.ఎం. కూర్మారావుకు రాఖీ కట్టి మిఠాయిలు తినిపించారు. శ్రావణమాసం మూడవ సోమవారం రాఖీ పౌర్ణమి సందర్భంగా సృష్టిలో ఎన్నో బంధాలు ఉన్నా రక్తం పంచుకు పుట్టిన అన్నాచెల్లెళ్ళు ,అక్కాతమ్ముళ్ల అపురూపమైన బంధమే ఈ రక్షాబంధన్ అని కుటుంబంలో అలకలు, బుజ్జగింపులు, ఊరడింపులు జరుగుతూ ఎన్నాళ్లయినా, ఎన్నేళ్లయినా చెరగని బంధమే అన్నాచెల్లెళ్ల బంధం అని ఏ.పీ.ఎం. పైడి కూర్మారావు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల సమైక్య అకౌంటెంట్ రోజా, డేటా ఎంట్రీ ఆపరేటర్ జగదీష్ తో పాటు క్లస్టర్ కోఆర్డినేటర్లు రమణ ,చంద్రావు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య విద్యార్థినిపై అత్యాచారం హత్య చేసిన దోషులను కఠినంగా శిక్షించాలి




కొయ్యలగూడెం **ఆగస్టు 19 జనం రిపోర్టర్ :** ఏలూరు జిల్లా కొయ్యలగూడెం మండలం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో కళాశాల నుండి మృతి చెందిన కలకత్తా ఆర్జీకర్ పీజీ వైద్య విద్యార్థినికి న్యాయం చేయాలని తాడేపల్లిగూడెం రోడ్ సెంటర్ మరియు బైపాస్ వినాయక టెంపుల్ వరకు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ మరియు మానవహారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పిడిఎస్యు జిల్లా ఉపాధ్యక్షులు కలకత్తా మహానగరంలో ఆర్ జి కర్ ప్రభుత్వ మెడికల్ కళాశాల హాస్పిటల్ లో ఆగస్టు 9వ తారీఖున రాత్రి పీజీ ట్రైనీ విద్యార్థిని మౌమీతపై అత్యంత పాసవికంగా కర్కసంగ దాడి చేసి అత్యాచారం చేసి హత్య చేయడం సిగ్గుచేటు చర్య అన్నారు. కావున బాధిత మృతురాలికి తక్షణమే న్యాయం చేయాలని,అత్యాచారం చేసి హత్య చేసిన దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. వైద్యురాలి మృతి పై సుప్రీంకోర్టు న్యాయమూర్తితో సమగ్ర విచారణ జరపాలని, హత్యకు కారకుడైన సంజయ్ ను కఠినంగా శిక్షించి బహిరంగంగా ఉరితీయాలని డిమాండ్ చేశారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాలు పూర్తయినప్పటికీ బాలికలకు విద్యార్థినిలకు మహిళలకు రక్షణ కరువైందన్నారు. కావున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్భయ దిశ పోక్స్ చట్టాల్ని పటిష్టంగా అమలుపరచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు కళాశాల నాయకులు గురుగుంట్ల ఉదయ్, డి. రవీంద్ర, శీలమంతుల వినయ్, గురుగుంట్ల భాస్కర్, కే. వికాస్, ఎస్. చిన్నారెడ్డి, ఎన్. శ్రీనివాస్ రెడ్డి, ఎస్.కె ముస్తఫా, సోదం లక్ష్మణ్ దొర, గేల్లె సాయి,జంపల్లి హాసిని, మోదగ పద్మశ్రీ, కుంచ కనకదుర్గ, మంచిమీ అంజలి, ముప్పిడి మాధురి, . శరణమయి, పి. పావని, ఎస్. సాయి దుర్గ, బి. కౌసల్య, జి. స్వర్ణలత మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## బహిరంగ మద్యపానం నిషేధం

### -రూల్స్అతిక్రమించిన వారికికఠిన చర్యలు తప్పవంటున్న

### -ఎస్ ఐ ఎన్. రామలింగేశ్వరరావు



ఏలేశ్వరం, **ఆగస్టు 19 జనం రిపోర్టర్ :** బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం చేసినట్లయితే అట్టివారిపై కఠిన చర్యలు తప్పవని ఏలేశ్వరం ఎస్ ఐ ఎన్ రామలింగేశ్వర రావు హెచ్చరించారు. ఈ మేరకు స్థానిక పోలీస్ స్టేషన్లో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాను ఇటీవలే ఎస్సైగా బాధ్యతలు తీసుకున్నట్లు తెలిపారు. అసంఘిక కార్యకలాపాలు నిర్వహించే వారిపై ఉక్కు పాదం మోపుతున్నట్లు ఆయన తెలిపారు. బెల్ట్ షాపులు నిర్వహణపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఏలేశ్వరం మెయిన్ సెంటర్లో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చేసేందుకు ప్రత్యేకించి చేపడుతున్నట్లు తెలిపారు. యువత గంజాయి మత్తు పదార్థాలు వంటి వాటికి దూరంగా ఉండాలని ఆయన సూచించారు. అనంతరం విలేకరులు సూచించిన పలు సమస్యలపై ఆయన ప్రత్యేక దృష్టి పెడుతున్నట్లు ఆయన తెలిపారు.

## ఎలక్షన్ తహసిల్దార్ ఫణికుమార్ కు సన్మానం .




పొన్నూరు **ఆగస్టు 19 జనం రిపోర్టర్ :** గుంటూరు జిల్లా పొన్నూరు తహసిల్దార్ కార్యాలయంలో ఎలక్షన్ డిప్యూటీ తహసిల్దార్ గా పనిచేస్తున్న ఫణి కుమార్ ఈ ఏడాది స్వతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఉత్తమ సేవా పురస్కారం మంత్రి నారా లోకేష్ చేతుల మీదగా అందుకున్నాను. ఈ సందర్భంగా సోమవారం పొన్నూరు తహసిల్దార్ కార్యాలయంలో ఎన్నికల అధికారి ఫణి కుమార్ ను నియోజకవర్గ ఎన్నికల అధికారి హరిహరనాథ్, డిటి ప్రశాంతి ,కార్యాలయ సిబ్బంది సన్మానించారు.

## వివిధ గ్రామ సోదరి సోదరి మనులకు రాఖి పౌర్ణమి శుభాకాంక్షలు

### నవాబుపేట మండల్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్..!!



వికారాబాద్ జిల్లా **ఆగస్టు 19 జనం రిపోర్టర్ :** నవాబుపేట మండల కేంద్రంలోని రాఖీ పౌర్ణమి పండుగ శుభ సందర్భంగా నవాబుపేట కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్ ఆయన మాట్లాడుతూ సోదరీ సోదరీమణులకు ప్రత్యేకగా నిలిచిన ఈ పండగ రక్షాబంధన్ పండుగ అన్నారు. నవాబుపేట మండల కేంద్రంలోని ప్రజలందరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. జీవితాంతం వారికి అండగా ఉండాలని ఆడబిడ్డలు తమ అన్నదమ్ముళ్లకు అనురాగంతో రక్షాబంధనాన్ని కట్టడం గొప్ప సందర్భం... దేశవ్యాప్తంగా జరుపుకునే రక్షా బంధన్ పండుగ సహోదరత్వానికి ప్రతీకతెలంగాణ ప్రజలందరికీ రక్ష బంధన శుభాకాంక్షలు తెలిపారు.

## మృతుని భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన మండల కాంగ్రెస్ నాయకులు



హసన్ పర్తి మండలం **ఆగస్టు 19 జనం రిపోర్టర్ :** వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు ఆదేశాల మేరకు హసన్ పర్తి మండలంలోని గ్రామం బైరాన్ పల్లి లో గ్రామ మాజీ ఎంపీటీసీ ములకలపల్లి కుమారస్వామి రోడ్డు ప్రమాదంలో మరణించాడు నేడు వారి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన హసన్ పర్తి మండల అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి, బ్లక్ అధ్యక్షులు తంగేళ్ల పెల్లి తిరుపతి, ఆవుల పవన్ కళ్యాణ్,బండ చంటి రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు కన్నబోయిన కుమార్, గ్రామ యూత్ అధ్యక్షులు కన్నబోయిన రామకృష్ణ, సీనియర్ నాయకులు కుమార్ స్వామి,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ శాసనసభావతి స్పీకర్ గడ్డంప్రసాద్ కుమార్ కు రాఖీ కట్టిన మంత్రి సీతక్క..!!



వికారాబాద్ **ఆగస్టు 19 జనం రిపోర్టర్ :** రాఖీ పౌర్ణమి సందర్భంగా తెలంగాణ శాసనసభాపతి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క శాసనసభలోని స్పీకర్ చాంబర్ లో రాఖీ కట్టారు.మంత్రి సీతక్కతో పాటుగా స్పీకర్ ప్రసాద్ కు నారాయణపేట,సత్తుపల్లి శాసనసభ్యులు చిట్టెం పర్ణికా రెడ్డి,మట్టా రాగమయి లు రాఖీలు కట్టారు.

## ఉద్యోగ భద్రత కల్పించాలి

### కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ ఎంప్లాయిస్ ప్రభుత్వానికి వేడుకోలు.




ఏలేశ్వరం, **ఆగస్టు 19 జనం రిపోర్టర్ :** ఆంధ్రప్రదేశ్ స్టేట్ బేవరేజస్ కార్పొరేషన్ అధీనం లో పనిచేస్తున్న కాంట్రాక్టు , ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు సోమవారం స్థానిక మెయిన్ ప్రభుత్వ మద్యం షాప్ వద్ద ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివిన తాము గత 15 సంవత్సరాలుగా ఏ విధమైన ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్లు వెలువడక నిరుద్యోగులుగా మిగిలిపోతావేమో అని ఆర్థిక బాధలతో ఇబ్బంది పడుతున్న తమకు ఉద్యోగాలు ఇచ్చిందన్నారు. అప్పటి విధానాల ప్రకారం ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 3600 ప్రభుత్వ మద్యం షాపులను ఏర్పాటుచేసి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బేవరేజస్ కార్పొరేషన్ ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన పనిచేయుటకు రాష్ట్ర ప్రభుత్వ అధికారికంగా నోటిఫికేషన్ ఇవ్వటం అన్నారు. ఈ ఎంపిక ప్రక్రియ మెత్తం స్థానిక ( జిల్లా కలెక్టర్, ఎమ్మార్వో, ఎక్సైజ్ సూపరిడెంట్ ) వారి సమక్షంలో ఇంటర్వ్యూ, సర్టిఫికేట్ వేరిఫికేషన్ చేసి ఔట్ సోర్సింగ్ పరిధిలో రాష్ట్ర వ్యాప్తంగా 15000 మందిని ఎంపిక చేసారు అన్నారు.కానీ 2024 జరిగిన సార్వత్రిక ఎన్నికల తరువాత రాష్ట్రం మొత్తం నూతన మద్యం పాలసీ( ప్రైవేటీకరణ) అనే విషయం రాష్ట్ర వ్యాప్తంగా వినిపిస్తుంది. దీంతో మద్యం షాపుల్లో పనిచేస్తున్న మాకు ఉద్యోగం ఉంటుందో లేదో అనే ఆందోళనలో ఉన్నాం అని విచారం వ్యక్తం చేశారు. ఈ వయసులో ప్రభుత్వ ఉద్యోగం పొందడానికి అర్హత కోల్పోయాం. ప్రస్తుత యువకులతో పోటీపడే అవకాశం లేదు. కావున ప్రస్తుత ప్రభుత్వం మానవతా దృక్పథంతో ఆలోచించి మాకు ఉద్యోగ భద్రత కల్పించవలసిందిగా కోరుతున్నామని ఆశతో వేడుకున్నారు. ఈ విషయమై ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న 15000 మంది ఉద్యోగులు ప్రభుత్వ అధికారులకు నేతలకు మా పరిస్థితిని వివరించామని, కానీ ఇప్పటివరకు ఎవరు స్పష్టమైన హామీ ఇవ్వలేదని ఆవేదన చెందుతున్నారు. మా జీతం పైనే యావత్ కుటుంబం జీవనం ఆధారపడి ఉందని కన్నీటి పర్యంతం అయ్యారు.అందరికీ 30సంవత్సరాల వయసు దాటిపోవడంతో ప్రైవేట్ కంపెనీ లకు కూడా అర్హత లేకుండా పోయినది. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం మాకు వేరొక ఔట్ సోర్సింగ్ కార్పొరేషన్ లో ఎక్కడైన ఉద్యోగ అవకాశం కల్పించాలని మీడియా ద్వారా ప్రభుత్వాన్ని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో అద్దూరి సూరిచంద్ర, మాదే శివప్రసాద్, ఎన్నే దుర్గా పసాద్, రాయి సునీల్, పత్తిగుళ్ళ దుర్గాప్రసాద్, రొబ్బల కొండబాబు పాల్గొన్నారు.

## దామెరలో పోచమ్మ తల్లి విగ్రహ

### పునః ప్రతిష్ట కార్యక్రమం ప్రారంభం.ఆలయ కమిటీ సభ్యులు వెల్లడి



హసన్ పర్తి మండలం **ఆగస్టు 19 జనం రిపోర్టర్ :** హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గ పరిధిలోని దామెర గ్రామంలో సోమవారం నుంచి 3 రోజుల పాటు గ్రామ దేవత పోచమ్మ తల్లి విగ్రహ పునఃప్రతిష్ట కార్యక్రమంను నిర్వహించ నున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు సోమవారం మీడియాకు వెల్లడించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ దామెర గ్రామంలో పోచమ్మ తల్లి విగ్రహ పునఃప్రతిష్ట కార్యక్రమంలో దామేర గ్రామ ప్రజలు తమకు తోచిన విదంగా వస్తు రూపేణా లేదా ధనం ఆలయ నిర్మాణంలో పాలు పంచు కోవాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

## ఇద్దరు పోలీసులపై వేటు..!!

వికారాబాద్ జిల్లా **ఆగస్టు 19 జనం రిపోర్టర్ :**వికారాబాద్ జిల్లా పూడూరు మండల బిజెపి అధ్యక్షుడు రాఘవేందర్ పై హత్యాయత్నం ఘటనలో ఇద్దరు పోలీసు సిబ్బంది పై ఉన్నతాధికారులు వేటు వేశారు. ఈనెల 16 న రాఘవేందర్ పై హత్యాయత్నం జరిగిన సమయంలో కారులో హెడ్ కానిస్టేబుల్, హోంగార్డు ఉన్నారని బిజెపి నాయకులు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు.దీనికి సంభందించిన సిసి ఫుటేజ్ లు కూడా సమర్పించారు.ఈ నేపథ్యంలో విచారణ జరిపిన అధికారులు ప్రైవేటు వాహనంలో హెడ్ కానిస్టేబుల్ పెంటయ్య,హోంగార్డు ఆంజనేయులు ఉన్నట్టు తేలడంతో వారిపై వేటు వేశారు. ఎస్పీ కార్యాలయానికి అటాచ్ చేస్తు ఆదేశాలిచ్చారు.

TELANGANA STATE POLICE
Duty Honour Compassion

## వికారాబాద్ పట్టణ వాసి సాయి రెడ్డి కి రాఖీ కట్టిన పంచాయతీరాజ్ రాష్ట్ర మంత్రి సీతక్క..!!



వికారాబాద్ జిల్లా **ఆగస్టు 19 జనం రిపోర్టర్ :** రక్షా బంధన్ సందర్భంగా హైదరాబాద్ లోని అసెంబ్లీ ఆవరణలో లిరాష్ట్ర పంచాయతీ రాజ్ మరియు స్త్రీంశిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి సీతక్క వికారాబాద్ పట్టణ వాసి సాయి రెడ్డి కి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు.పండుగ వేళ తనకు రాఖీ కట్టిన సోదరి సీతక్కతో పాటు... ప్రతి ఆడబిడ్డ సుఖ సంతోషాలతో ఉండాలని మనసారా కోరుకుంటున్నట్లు తెలిపారు.

## నిస్సహాయుల ఆశ్రమంలో రక్షాబంధన్ వేడుకలు...




రామగుండం **ఆగస్టు 19 జనం రిపోర్టర్ :** గోదావరిఖని గాంధీ నగర్ లోని , బాలల సంరక్షణ నిస్సహాయుల పిల్లల ఆశ్రమంలో "వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ" ఆధ్వర్యంలో, లైఫ్ స్టైల్ బ్యూటీ కేర్ , ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ నిర్వాహకులు సురభి శ్రీలేఖ సహకారంతో, చిన్నారి సహస్ర చేతుల మీదుగా ఆశ్రమంలోని పిల్లలకు రాఖి కట్టి స్వీట్లు, పండ్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ లయన్. డాక్టర్,సురభి శ్రీధర్ మాట్లాడుతూ. బాలల సంరక్షణ సంస్థలోని నిస్సహాయ పిల్లలకు "వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ" ఆధ్వర్యంలో చిన్నారి సహస్ర చేతుల మీదుగా రాఖి కట్టించి రాఖీ పౌర్ణమి వేడుకలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. రక్తం పంచుకొని పుడితేనే రక్తసంబంధీకులు అనుకోవడం కాదు అని, రక్తం పంచుకుని పుట్టకపోయినా ఎదుటివారికి నేనున్నాను అని భరోసా కల్పించే ప్రతి వ్యక్తి రక్త సంబంధికుడే అని అన్నారు. "వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ" ఆధ్వర్యంలో ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని దానిలో భాగంగానే నిస్సహాయుల ఆశ్రమంలో రక్షబంధన్ వేడుకలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో 27వ.డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కల్వల సంజీవ్ శిరీష, ఎన్ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి బైరిమల దుర్గాప్రసాద్, ఆశ్రమ నిర్వాహకులు రాజయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

## డా.మౌమిత దేవ్ నాథ్ కి కొవ్వొత్తులతో ఘన నివాళులు..

### వికారాబాద్ జిల్లా యూత్ అధ్యక్షులు కృష్ణ భీం..





వికారాబాద్ జిల్లా **ఆగస్టు 19 జనం రిపోర్టర్ :** నవాబుపేట మండల కేంద్రంలోనిలింగంపల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద భీమ్ ఆర్మీ వికారాబాద్ జిల్లా యూత్ అధ్యక్షులు కృష్ణ భీం ఆధ్వర్యంలో డా.మౌమిత కి కొవ్వొత్తులతో ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భీమ్ ఆర్మీ వికారాబాద్ జిల్లా యూత్ అధ్యక్షులు కృష్ణ భీం మాట్లాడుతూ ఆగస్టు 9న పశ్చిమబెంగాల్ రాష్ట్రం కలకత్తా నగరంలో ఆర్ జి కార్ మెడికల్ కళాశాలలో పాశవికంగా అత్యాచారం చేసి చంపడం దురదృష్టకరమని దేశంలో ఒక వైద్యురాలికే ఇలాంటి పరిస్థితి ఉంటే సామాన్యుల పరిస్థితి ఏమిటో అర్థం కావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మౌమిత పై అత్యాచారం చేసి చంపిన వ్యక్తులను తక్షణమే ప్రజా కోర్టులో ఉరితీయాలని డిమాండ్ చేశారు. రోజురోజుకి దేశంలో ఆడపిల్లలపై అత్యాచారాలు దాడులు పెరుగుతున్నాయని వీటిని అరికట్టడానికి కేంద్ర ప్రభుత్వం ఇంకా కఠినమైన చట్టాలు తీసుకురావాలని అన్నారు.

## ఆర్టీసీ బస్సులో మహాలక్ష్మికి జన్మనిచ్చిన మహిళ..!!



వికారాబాద్ జిల్లా **ఆగస్టు 19 జనం రిపోర్టర్ :** తెలంగాణ ఆర్టీసీ బస్సులో పురిటి నొప్పులతో బాధ పడుతున్న ఓ గర్భిణికి ఆర్టీసీ కండక్టర్ పురుడు పోసి మానవత్వం చాటుకున్నారు. గద్వాల మండలం కొండపల్లి గ్రామానికి చెందిన చెందిన సంధ్య సోమవారం ఉద యం గద్వాల డిపోకు చెందిన టీఎస్ 33 టి 2543 నెంబర్ గల ఆర్టీసీ బస్సు గద్వాల్ నుండి వనపర్తి కి పల్లె వెలుగు బస్సు లో వెళ్తున్న క్రమంలో వనపర్తి కి దాదాపు 15 కి.మీ దూరంలో నాసినపల్లి గ్రామ స్టేజ్ వద్ద గర్భిణీకి పురిటి నొప్పులు తీవ్రమయ్యాయి. ఈ విషయాన్ని గమనించిన కండక్టర్ జి.భారతి అప్రమత్త మై డిపో మేనేజర్కు సమా చారం అందించారు. డీఎం సూచనల మేరకు ఒక నర్సు, మహిళా ప్రయాణి కుల సాయంతో సాధారణ ప్రసవం చేశారు. ఆమె పండంటి ఆడ బిడ్డకు జన్మనిచ్చారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం వన పర్తి గవర్నమెంట్ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం తల్లీబిడ్డా క్షేమంగా ఉన్నారు. బస్సులోనే కాన్పు చేసి మానవత్వం చాటు కున్న కండక్టర్ భారతీతో పాటు నర్సు, మహిళా ప్రయాణికులను ఆర్టీసి ప్రయాణికులు, అధికారులు అభినందనలు తెలియ జేశారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 4 అర్జీలు.



పొన్నూరు **ఆగస్టు 19 జనం రిపోర్టర్ :** గుంటూరు జిల్లా పొన్నూరు పొన్నూరు పట్టణం మున్సిపల్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 4అర్జీలు అందినట్లు డిప్యూటీ తహసిల్దార్ ప్రశాంతి మీడియాకు తెలిపారు. 2 మామిళ్ళపల్లి పిఎస్, 2 ఇరిగేషన్,1 ఆర్డబ్ల్యూఎస్ సమస్యలు పరిష్కరించమని అర్జీలు అందినట్లు ఆమె పేర్కొన్నారు. అర్జీలను పరిశీలించి ఆయా శాఖలకు పంపి సత్వరమే పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు మున్సిపల్ కమిషనర్ నయుం అహ్మద్ పాల్గొన్నారు.

## మునిసిపల్ కార్మికులకు కనీస వేతనం 26వేల వేతనాల అమలుపై పోరాడుదాం...

### పి ఆర్ సి వేతన సవరణలు చేయాలని డిమాండ్ చేసిన మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏసురత్నం...




రామగుండం **ఆగస్టు 19 జనం రిపోర్టర్ :** మున్సిపల్ కార్మికుల సమస్యలపై సోమవారం గోదావరిఖనిలోని బస్టాండ్ ఏరియాలో, మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం, గాంధీనగర్ ఇతర ప్రధాన కుడాలలో కమున్సిపల్ కార్మికులు సమస్యలపై ఉదయం ఐదు గంటల నుండి కార్మికులతో ముఖాముఖిగా మాట్లాడిన ఏఐటీయూసీ అనుబంధ మున్సిపల్ కాంట్రాక్ట్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ ఎంప్లాయిస్ వర్కర్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ కే. ఏసురత్నం వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏసురత్నం మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం రెండో వేదన సవరణ చేయలేదని కావున వెంటనే చేయాలని 30-జూలై- 2024 ఇందిరా పార్క్ వద్ద ఏఐటీయూసీ నాయకత్వాన భారీ ఎత్తున ధర్నా నిర్వహించడం జరిగిందని, మున్సిపల్ ఉద్యోగులు, కార్మికులు పే-రివిజన్ (వేతన సవరణ) చేయాలని అప్పటివరకు ఇప్పుడున్న జీతానికి అదునంగా మరొక 3500 ఇవ్వాలని మునిసిపల్ కార్మికులకు కనీస వేతనం 26వేల రూపాయలు వేతనం చెల్లించాలని, కార్మికులకు



ఎక్స్గ్రేషియా ప్రమాదవ శాత్తు మరణిస్తే 20 లక్షల రూపాయల అలాగే అవుట్సోర్సింగ్ కార్మికులకు రిటైర్ అయితే ఉద్యోగ బెనిఫిట్స్ ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. నిరంతరం ఒక ప్రాంతం బాగుండాలంటే, ఉదయాన్నే లేచి కార్మికులందరూ నగరాన్ని చెత్తాచెదారాన్ని తొలగించి, అందంగా తీర్చిదిద్దే కార్మికులకు కనీస సౌకర్యాలతో పాటు వారికి పనిముట్లు ఇవ్వకుండా సంబంధించిన అధికారులు నిర్లక్ష్యం చేయడం తగదని, ముఖ్యంగా గ్లౌజెస్ ,మాస్కులు, యూనిఫామ్, బూట్లు, సబ్బులు, బెల్లం, రైన్ కోట్లు ఇంకా వారికి కావలసిన ఇతర వస్తువులను అంది ఇవ్వకపోవడం దురదృష్టకరమని, నెలకొకసారి వారి ఆరోగ్య రీత్యా హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలని వారు నగరపాలక సంస్థ అధికారులను డిమాండ్ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు కందుకూరి రాజారత్నం, ఏంఏ. గౌస్, మద్దెల దినేష్ తదితరులు పాల్గొన్నారు.అనంతరం మున్సిపల్ కార్మికుల సమన్వయ నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని ఈ కమిటీకి కన్వీనర్ గా ఏం. ఏ గౌస్, కో-కన్వీనర్ గా మద్దెల దినేష్ , కార్యనిర్వాహన సభ్యులుగా రాజేందర్, సారయ్య ,రాయమల్లు, స్వరూప, లత ,రవి ,రాజేశ్వరి ,పద్మ ,లక్ష్మి, మల్లమ్మ, ముంతాజ్ లతో కమిటీ వేయడం జరిగిందన్నారు.

## పొన్నూరులో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ డే.



పొన్నూరు **ఆగస్టు 19 జనం రిపోర్టర్ :** ప్రపంచ ఫోటోగ్రఫీ డే ను పురస్కరించుకొని పొన్నూరు ఫోటోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫోటోగ్రఫీ డే వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. స్థానిక లక్ష్మీ స్టూడియో నందు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. కెమెరా సృష్టికర్త డాగురె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం అమ్మ సేవా నిలయం నందు వృద్ధులకు మిఠాయిలు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు మహమ్మద్ జిలాని మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా జరుపు కుంటున్న ఫోటోగ్రఫీ డే ఫోటోగ్రాఫర్లందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆయన ఆకాంక్షించారు. కాలానుగుణంగా మార్పులు చెందినప్పుడే పోటీ ప్రపంచంలో మనుగడ సాధ్యమని కొత్త టెక్నాలజీ పట్ల ప్రతి ఫోటోగ్రాఫర్ అవగాహన కలిగి ఉండాలని ఆయన కోరారు. ఫోటోగ్రాఫర్ల సంక్షేమానికి అసోసియేషన్ కట్టుబడి పని చేస్తుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో సెక్రెటరీ డిబిజి తిలక్ ,ఉపాధ్యక్షులు గేరా సుధీర్, జాయింట్ సెక్రెటరీ షేక్ జానీ షహీద్, ట్రెజరర్ బి రామాంజనేయులు, కోఆర్డినేటర్ బి ప్రసాద్, కార్యవర్గ సభ్యులు గుల్జార్, వెంకట్, ఆంజనేయులు, ఫోటోగ్రాఫర్లు గోవర్ధన్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.



## పొన్నూరులో నూతన యాక్సిస్ బ్యాంక్ ప్రారంభించిన డాక్టర్ సజ్జ హేమలత




పొన్నూరు **ఆగస్టు 19 జనం రిపోర్టర్ :** గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణం జి బి సి రోడ్ లో సోమవారం పొన్నూరు మాజీ మున్సిపల్ చైర్పర్సన్, తెదేపా నాయకురాలు డాక్టర్ సజ్జ హేమలత నూతన యాక్సిస్ బ్యాంక్ కార్యాలయం ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఖాతాదారులకు మెరుగైన సేవలను అందించి బ్యాంకు అభివృద్ధి చెందే విధంగా ముందడుగు వేయాలని ఆమె సిబ్బందిని సూచించారు. పొన్నూరు పరిసర ప్రాంత ప్రజలు యాక్సిస్ బ్యాంక్ సేవలను వినియోగించుకోవాలని ఆమె ఆకాంక్షించారు. కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది, పలువురు పాల్గొన్నారు.

## రుణమాఫీ కానీ రైతులు రైతు వేదిక కేంద్రాన్ని సంప్రదించాలి..!!

### జిల్లా వ్యవసాయ శాఖఅధికారి గోపాల్..!!



వికారాబాద్ జిల్లా **ఆగస్టు 19 జనం రిపోర్టర్ :** రుణమాఫీ కానీ రైతులు మండలాలలో ఏర్పాటుచేసిన ఫిర్యాదు కేంద్రాన్ని సంప్రదించవలసిందిగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోపాల్ తెలిపారు. ఇప్పటివరకు రెండు లక్షల లో ఉన్న రైతులకు రుణమాఫీ వర్తించడం జరిగిందని, వివిధ కారణాల వల్ల అర్హులైన లబ్ధిదారులకు రుణమాఫీ కానీ ఎడల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జిల్లా పరిధిలోని వివిధ మండలాల కేంద్రంలోని నిర్వహించిన రైతు వేదిక కేంద్రాలలో ఫిర్యాదు కేంద్రం ఏర్పాటు చేశారని ఆయన అన్నారు. రైతులు ఇబ్బంది పడకుండా రైతు వేదిక కేంద్రాలకు వెళ్లి కేంద్రాన్ని సంప్రదించి సమస్యలను తెలిపారు. ఏవేని సాంకేతిక కారణాలవల్ల తప్పులు దొరికినట్లైతే సరిచూసుకోవాల్సిందిగా జిల్లా వ్యవసాయ శాఖఅధికారి తెలిపారు

## మా స్థలము మాకు ఇప్పించండి సార్

### స్థల ఆక్రమణ పై తహసిల్దార్ కు ఫిర్యాదు.



నందలూరు, **ఆగస్టు 19 జనం రిపోర్టర్ :** మండలంలోని నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామపంచాయతీ అరవపల్లెలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానం సమీపంలోని తమ స్థలాలను జంబు రవీంద్రబాబు అనే విశ్రాంత ఉద్యోగి ఆక్రమించాడని, తమకు న్యాయం చేయాలని స్వర్ణాంధ్ర సంస్థ అధ్యక్షులు వేపగుంట సాం రాజ్, కుంచెపు లక్ష్మీనరసమ్మ తాహసిల్దార్ అమర్ నాథ్ కు సోమవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సాంరాజ్ మాట్లాడుతూ తనకు చెందిన మూడు సెంట్ల స్థలంలో ఒకటిన్నర సెంటు స్థలం నందు బేస్మట్టం వేయడం జరిగిందని, మిగిలిన ఒకటిన్నర సెంటును, అదేవిధంగా లక్ష్మీనరసమ్మ తనకు చెందిన మూడు సెంట్ల స్థలంలో రెండు సెంట్లు స్థలం నందు ఇంటిని నిర్మించుకోగా మిగిలిన ఒక సెంటు స్థలాన్ని మొత్తం తమ ఇద్దరికీ చెందిన రెండున్నర సెంటు స్థలాన్ని జంబు రవీంద్రబాబు ఆక్రమించాడని, మా స్థలాన్ని మాకు ఇప్పించాలని ఇంచార్జ్ తా హసిల్దార్ ను కోరగా, ఈ స్థలాలు చెరువు తట్టుకు సంబంధించిన స్థలం అని అన్నారని, కానీ ప్రభుత్వ అడంగల్ లో 7 ఎకరాల స్థలము ఉండేదని, ఐదు ఎకరాముల స్థలంలో అన్ని కులాలకు సంబంధించిన వ్యక్తులు ఇల్లు నిర్మించుకున్నారని వారితోపాటు నేను కూడా బేస్ మట్టం వేసుకున్నానని, ఆమె ఇల్లు నిర్మించుకున్నదని, ఈ ఐదు ఎకరముల స్థలంలో కొంతమందికి మూడు సెంట్లు ,రెండున్నర సెంట్లు, రెండు సెంట్లు తో అక్కడ ఉన్నవారు చెరువు తట్టు స్థలంలో ఇల్లు నిర్మించుకున్నారు. అప్పటి రెవిన్యూ అధికారులు, ఇప్పటి రెవెన్యూ అధికారులు వారిని ఎవరు పట్టించుకోలేదు. కానీ మేము మాత్రం ఫిర్యాదు చేస్తే ఆ స్థలము చెరువు తట్టు స్థలమని అంటున్నారని అన్నారు. ఈ చెరువు తట్టు స్థలంలో జంబు రవీంద్రబాబు మరియు వారి బంధువుల ఇల్లు నాలుగు మిద్దెలు కట్టినారని, చెరువు తట్టు అడంగల్ లిస్టు లో 62 మంది పేర్లు మాత్రమే ఉన్నాయని వాటిలో మా పేర్లు ఉన్నాయని, అందులో వరుస సంఖ్య 26, 27 నెంబర్లలో మా పేర్లు ఉన్నాయని,కానీ ఆ లిస్టులో జంబు శశికళ భర్త జంబు రవీంద్రబాబు పేర్లు ఆ లిస్టులో లేవని అన్నారు. వీటిపై మేము ఫిర్యాదు చేయగా మమ్మల్ని విచారించడం జరిగిందని, మా స్థలాలు దౌర్జన్యంగా కబ్జా చేసి ఇల్లు నిర్మించుకున్న అతనిపైన ఎటువంటి విచారణ చేయడం లేదని, మమ్మల్ని మాత్రం వీఆర్వో ,ఆర్ఐ ఆఫీస్ చుట్టూ తిప్పుకుంటు మమ్మల్ని విచారిస్తున్నారని, కానీ రెవిన్యూ అధికారులు మాత్రం వారి ఇంటి దగ్గరికి వెళ్లి విచారించడం లేదని అన్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి విచారించి మా స్థలంలో నిర్మించిన వాటిని తొలగించి మా స్థలము మాకు అప్పగించాలని కోరారు.

## బంధాలకు ప్రతీక రాఖి పౌర్ణమి



చొప్పదండి, **ఆగస్టు 19 జనం రిపోర్టర్ :** చొప్పదండి పట్టణం తో పాటు మండలంలోని అని గ్రామంలో రాఖి పౌర్ణమి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా అన్నదమ్ములు ఇండ్లకు అక్క చెల్లెలు వెళ్లారు.రాఖీలు కట్టి స్వీట్లు తినిపించి సంబరాలు జరుపుకున్నారు.అక్క ల వద్ద తమ్ములు,అన్న ల వద్ద చెల్లెలు ఆశీర్వాదం తీసుకున్నారు.నువు నాకు రక్ష...నేను నికు రక్ష..మనం దేశానికి రక్ష అంటూ పండుగ వేడుకలు జరుపుకున్నారు. రాఖీ పౌర్ణమి వేడుకలతో ప్రతి గడపలో సందడి వాతావరణం నెలకొంది.రాఖీ పౌర్ణమి సందర్భంగా స్వీట్స్ స్టాల్స్,ఫ్యాన్సీ షాప్ లు కొనుగోలుదారులతో సందడిగా కనిపించాయి.

## వేడుకగా రక్షాబంధన్



నందలూరు, **ఆగస్టు 19 జనం రిపోర్టర్ :** మండలం లోని శ్రీ అన్నమాచార్య అకాడమీ పాఠశాలలో ఘనంగా రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించారు. సోమవారం రాఖీ పౌర్ణమి సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఏనుగుల బాలాంజనేయులు, డైరెక్టర్స్ మాడపూరి హేమలత, సమ్మెట ఉమా మహేష్ లు రక్షాబంధన్ విశిష్టతను విద్యార్థులకు తెలియచేసారు. అనంతరం పాఠశాలలోని అన్నా చెల్లెల్లు, అక్క తమ్ముళ్లకు వారిచే రాఖీ కట్టించారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## పొన్నూరులో ఎరువులు దుకాణాలు తనిఖీ.



పొన్నూరు **ఆగస్టు 19 జనం రిపోర్టర్ :** గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలో సోమవారం పొన్నూరు సబ్ డివిజన్ ఏడిఏ వి రామకోటేశ్వరి సిబ్బందితో కలిసి ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. యూరియా, డిఏపి,కాంప్లెక్స్, పొటాష్, సింగిల్ సూపర్ ఫాస్పేట్అన్ని ఎరువుల దుకాణాల్లో నిల్వలు, స్టాక్ రిజిస్టర్, తదితరాలను తనిఖీ చేశారు. రైతులకు లూజు పెరుగు అమ్మటం చట్టరీత్యా నేరమని అలానే దుకాణాల ముందు ధరల పట్టికను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ఆమె దుకాణదారులకు సూచించారు. ఎమ్మార్పీఎస్ ధరల కన్నా ఎక్కువ అమ్మితే శిక్షార్హులని హెచ్చరించారు. సరైన పత్రాలు లేకుండా ఎరువులు నిల్వ ఉంచితే శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ మండలంలోని 7 ( డీసీఎంఎస్, నిడుబ్రోలు సొసైటీ, పీటి పరువు సొసైటీ, దుప్పలపూడి సొసైటీ, మునిపల్లి సొసైటీ, చింతలపూడి సొసైటీ, పెదపాలెం సొసైటీ, భారతి నగర్ సొసైటీ ) సొసైటీలలో కూడా డిఏపి,కాంప్లెక్స్ యూరియా ఎరువులు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. కావలసిన రైతులు కొనుగోలు చేయాలని ఆమె సూచించారు. స్థానిక మండల వ్యవసాయ అధికారి డేగల వెంకట్రామయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా షోడశ దత్త మండపం భూమి పూజావేటపాలెం,



వేటపాలెం మండలం **ఆగస్టు 19 జనం రిపోర్టర్ :** చల్లారెడ్డిపాలెం పంచాయతీ కొత్తపాలెం వెళ్లేదారిలో ఉన్న దత్తక్షేత్రం నందు సోమవారం షోడశ దత్త అవతార మండపం నిర్మాణమునకు భూమి పూజా కార్యక్రమంఅత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. క్షేత్ర కన్వీనర్ శ్రీమతి కె ప్రమీల దేవి మాట్లాడుతూ దత్తక్షేత్రంలో అత్యంత అద్భుతంగా 18 అడుగుల ఎత్తుతో శ్రీ మహాలక్ష్మి అమ్మవారి పీఠం ఎదురుగా మహాలక్ష్మి అమ్మవారి స్థూపము ఏర్పాటు చేసి, ప్రారంభించడం జరిగింది అన్నారు. ఈ దత్తక్షేత్రంలో దత్తపీఠంతో పాటు పలు ఆధ్యాత్మిక మండపాలతో పాటు, శ్రీ మహాలక్ష్మీ స్థూపం అత్యంత అద్భుతంగా రూపుదిద్దడం జరిగింది. అష్టలక్ష్మి దేవతలతో పాటు మహాలక్ష్మి స్థూపం స్థూపం ఏర్పాటుతో క్షేత్రం కు ఒక శక్తి ఏర్పడిందన్నారు. అనంతరం క్షేత్ర అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు మాట్లాడుతూ 27సంవత్సరాలుగా నిరంతర హెూమం, సాధన ఫలితంగా శ్రీ దత్తాత్రేయ స్వామి అనుగ్రహంతో క్షేత్రం పరిపూర్ణ స్థాయికి, భక్తులసంకల్ప సిద్ధికి ఒక మూల స్థానం అయినదని తెలిపారు. క్షేత్ర ప్రహరీ నిర్మాణం పూర్తి చేయుటకు,దాతల సహకారం మరువలేనిదని వారికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.పూజలు అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదములు, అల్పాహారం ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. కార్యక్రమంలో క్షేత్ర ప్రధాన కార్యదర్శి నున్నా శివప్రసాదరావు, కోశాధికారి గుర్రం రంగనాయకులు, సహాయ కార్యదర్శి కె మురళీకృష్ణ,ఉపాధ్యక్షులు కరణం కోటేశ్వర రావు, సుఖర్ణ బాబు, పూర్ణచంద్ర రావు, కన్నయ్య, ఆదిలక్ష్మి, బండ్ల చంద్ర, చంద్ర కళ, రమాదేవి, కుమారి తదితర భక్త పరివారం పాల్గొన్నారు.

## జూనియర్ డాక్టర్ని అతికిరాతంగా అత్యాచారం, హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలి.




కాకినాడ జిల్లా, జగ్గంపేట, **ఆగస్టు 19 జనం రిపోర్టర్ :** పశ్చిమ బెంగాల్ కలకత్తాలోని మెడికల్ కాలేజ్ జూనియర్ డాక్టర్ని అతికిరాతంగా అత్యాచారం, హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి ఏగుపాటి అర్జునరావు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా జగ్గంపేట మండలం గోవిందపురం గ్రామంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. కలకత్తాలోని ఆర్జికర్ గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో పీజీ సెకండ్ ఇయర్ చదువుతున్న జూనియర్ డాక్టర్ (మౌనిత దెబ్నట్ ) ని అతి కిరాతకంగా అత్యాచారం, హత్య చేసిన దుండగులను వెంటనే అరెస్ట్ చేసి, ఉరి తీయాలన్నారు. ఈ సందర్భంగా ఏగుపాటి అర్జునరావు మాట్లాడుతూ ఇలాంటి ఘటన జరిగినప్పుడు మాత్రమే ప్రభుత్వాలు స్పందించడం కాకుండా మహిళలపై హింసాత్మక దాడులకు కారణమవుతున్న నేర వ్యవస్థలను అరికట్టడానికి నిర్దిష్టమైన చర్యలు చేపట్టాలని, మహిళలపై హింసను ప్రేరేపించే మద్యం,మత్తు పదార్థాలు, పోర్న్ సైట్లను నిషేధించాలని ఆయన డిమాండ్ చేశారు. నిర్భయ,దిశ,ఫోక్సో ఇలా అనేక చట్టాలు వచ్చినా గాని ఎక్కడా హత్యలు ఆగడం లేదని, చట్టాలు అమలు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫల మవుతున్నాయని ఆయన విమర్శించారు. 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకున్నంత మాత్రాన స్వతంత్రం వచ్చినట్టు కాదని, మహిళలు,విద్యార్థుల మాన, ప్రాణాలకు రక్షణ కల్పించినప్పుడే అసలైన స్వతంత్రం అని ఆయన తెలిపారు.ప్రధాని నరేంద్ర మోడీ వెంటనే స్పందించి పశ్చిమ బెంగాల్ గవర్నమెంట్ ను బర్తరఫ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఇలాంటి సంఘటనను జరిగినప్పుడు మానవ సమాజం స్పందించాలని ఆయన పిలుపునిచ్చారు. సిపిఎంఎల్ లిబరేషన్ జిల్లా కమిటీ మెంబర్ జగ్గంపూడి రాజు,ఐఫియా నాయకులు రబ్బల సంకురమ్మ, కోరుకొండ మరిడమ్మ,మురదాసు మంగయ్య అమ్మ,సంతక శ్రీను తదితరులు పాల్గొన్నారు..

## సిఐ చేరాలను మర్యాదపూర్వకంగా కలిసిన రాజారపు బిక్షపతి మాదిగ



హసన్ పర్తి మండలం **ఆగస్టు 19 జనం రిపోర్టర్ :** హనుమకొండ జిల్లా హసనపర్తి పోలీస్ స్టేషన్ లో స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ,సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ చేరాలు ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం ,ఇచ్చి శుభాకాంక్షలు ,తెలిపిన, మహాజన సోషలిస్ట్ పార్టీ ఎంఎస్ పి జిల్లా ఉపాధ్యక్షులు రాజారపు బిక్షపతి మాదిగ,మహాజన సోషలిస్టు పార్టీ ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు ఆరెపల్లి పవన్ మాదిగ ,ఎమ్మార్పీఎస్ , మొదటి తరం,సీనియర్ నాయకులు (ఆర్టిస్ట్) బోడ యుగంధర్ మాదిగ, ఎం ఎస్ పి హసన్పర్తి మండల కన్వీనర్, నమిండ్ల సూర్యం మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ బొక్క సాంబరాజు మాదిగ , ఎమ్మార్పీఎస్ మండల నాయకులు, తోట శ్రీకాంత్ మాదిగ ఎం ఎస్ పి హసన్పర్తి మండల నాయకులు మంద వీరస్వామి మాదిగ, ఎమ్మార్పీఎస్ దేవన్నపేట్ గ్రామ అధ్యక్షులు సందెల అరవింద్ మాదిగ ఎం వై ఎస్ నాగారం గ్రామ అధ్యక్షులు సిద్దు మాదిగ ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు ఎల్తూరి సురేష్ మాదిగ నాగారం గ్రామ మాజీ ఎంపిటిసి బండారి స్వర్ణలత సాంబన్న మాదిగ , నమిండ్ల ప్రసాద్ మాదిగ తదితరులు పాల్గొన్నారు

## పెళ్లిరోజు సందర్భంగా అన్నదానం

### - కార్తీక్ ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహణ



గుంటూరు జిల్లా,**ఆగస్టు 19 జనం రిపోర్టర్ :** తెనాలి వి.ఎస్.ఆర్ అండ్ ఎన్.వి.ఆర్ కాలేజి ఎదురు కాలవకట్ట వెంబడి నివసిస్తున్న చిన్నపిల్లలకు, నిరుపేదలకు, కంచర్ల నవీన్ కుమార్ శ్రావణి స్వరాజ్ పెళ్లిరోజు సందర్భంగా వారి కుటుంబ సభ్యుల సహకారంతో, కార్తీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసినఅనంతరం 60 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్తీక్ ఫౌండేషన్ ఫౌండర్ నందూరి కార్తీక్ మాట్లాడుతూ, నవీన్ కుమార్ శ్రావణి స్వరాజ్ పెళ్లిరోజు సందర్భంగా వారి కుటుంబ సభ్యులు, ఫ్రెండ్ సహకారంతో అన్నదానం చేయడం జరిగిందని, ఈ కార్యక్రమానికి సహకారం అందించిన దాతలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంచర్ల నవీన్ కుమార్, శ్రావణి స్వరాజ్, వారి కుటుంబ సభ్యులు, సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..



# విద్యార్థులు,యువకుల్లారా....."పారాహుషార్"

### -దేశ పరిణామాలపై అవగాహన లేకపోతే విచ్ఛిన్నమయ్యే ప్రమాదముంది

### -బంగ్లాదేశ్ లో సంక్షోభమే నిదర్శనం...

### -మన చరిత్ర,సంస్కృతిని మరుగుపడే ప్రమాదముంది

### -కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆందోళన



**ఆగస్టు 19 జనం రిపోర్టర్ :** దేశంలో జరుగుతున్న పరిణామాలు, దేశభక్తి వంటి అంశాలపై ఎప్పటికప్పుడు విద్యార్థులు, యువతలో అవగాహన కల్పించకపోతే దేశం విచ్ఛిన్నమయ్యే ప్రమాదముందని, ఇందుకు బంగ్లాదేశ్ పరిణామాలే ఇందుకు నిదర్శమని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హెచ్చరించారు."బంగ్లాదేశ్ లో రిజర్వేషన్ అనే అంశాన్ని తీసుకుని అక్కడి యువత, విద్యార్థులు అల్లకల్లోలం సృష్టించి యావత్ దేశాన్ని పూర్తిగా ప్రమాదంలోకి నెట్టేశారు. ఇయాళ బంగ్లాదేశ్ పూర్తిగా సంక్షోభంలో కూరుకుపోయింది. వాళ్ల డిమాండ్లు న్యాయమైందే కావచ్చు. కానీ వాళ్ల వెనుకండి నడిపిస్తున్న వాళ్ల ప్రయోజనాలేమిటి? దీనివల్ల దేశానికి జరిగే నష్టమేమిటి? అనే అంశాలపై అక్కడి యువత, విద్యార్థుల్లో అవగాహన కల్పించలేకపోవడంవల్లే ఆ దేశం నేడు క్లిష్టపరిస్థితుల్లో ఉంది."అని పేర్కొన్నారు. బంగ్లాదేశ్ పరిణామాల నేపథ్యంలో భారతదేశంలోని యువత, విద్యార్థులు అత్యంత జాగురకతతో ఉంటూ దేశ పరిణామాలపై ఎప్పటికప్పుడు అవగాహన పెంపొందించుకోవడంతోపాటు దేశాన్ని విచ్ఛిన్నం చేసే శక్తులపట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఈరోజు మంచిర్యాల జిల్లా చొక్కారాంనగర్ రాంపూర్ లోని శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయ నూతన భవన నిర్మాణానికి బండి సంజయ్ శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో బండి సంజయ్ మాట్లాడుతూ...ఉమ్మడి రాష్ట్రంలో మొట్టమొదటి శిశు మందిర్ భవనాన్ని నూతనంగా నిర్మించేందుకు పూర్వ విద్యార్థులే ముందుకు రావడం గొప్ప విషయం. భవిష్యత్తులో ఈ విద్యాలయమే తెలంగాణ, ఏపీలో నెంబర్ వన్ అయ్యే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. ఇక్కడ విద్యా సంస్థ కోసం 33 ఎకరాలిచ్చిన దాతలకు చేతులెత్తి నమస్కరిస్తున్నా. ప్రతి ఒక్కరూ ఈ భవన నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరుతున్నానని అన్నారు.తెలంగాణలో ఇతర ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలకు, శిశు మందిర్ కు ఉన్న తేడాను తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. కార్పొరేట్ స్కూళ్లలో కెరీర్ పేరుతో చదువు చెప్పడానికే పరిమితమవుతున్నారు. సంస్కృతి, దేశభక్తి గురించి పట్టించుకోవడం లేదు. ఏ విద్యా సంస్థలో ఎక్కువ ఫీజులుంటే అక్కడే బాగా చదువు చెబుతారనే చెడు భావన నేడు తల్లిదండ్రుల్లో కూడా రావడం బాధాకరం. సంస్కారం, సభ్యత, క్రమశిక్షణ, సమాజంపట్ల అవగాహన లేకుండా ఎంత చదివినా ఉపయోగం లేదు.నాలో రాజకీయ నేత కావాలనే స్కిల్స్ ఉన్నాయని గమనించి శిశు మందిర్ లో ప్రోత్సహించడంవల్లే నేను ఈ రోజు ఈస్థాయికి ఎదిగిన. ఎవరిలో ఏ స్కిల్స్ ఉన్నాయో గమనించి దానికి తగ్గట్లు ప్రోత్సహించడమే శిశు మందిర్ లక్ష్యం. కాలానుగుణంగా శిశు మందిర్ లో కూడా ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టినా.. దేశ భక్తి, సంస్కృతి, క్రమశిక్షణ, మాతృభాష పట్ల మమకారం మాత్రం మారలేదు. సదాచారం మారలేదు. నాకు సొసైటీలో గౌరవం ఉందంటే నేను శిశు మందిర్ స్టూడెంట్ ను కావడంవల్లే. దేశం, ధర్మం గురించి మాట్లాడగలుగుతున్నానంటే శిశు మందిర్ వల్లే.దేశంలో జరుగుతున్న పరిణామాలపై ఇతర కార్పొరేట్ పాఠశాలల్లో చర్చించరు. వాళ్లకు బట్టీ పట్టి చదివించడంతప్ప మరొకటి ఉండదు. కానీ శిశు మందిర్ ఆయా అంశాలపై చర్చించడంతోపాటు ఎప్పటికప్పుడు దేశంలో జరుగుతున్న మార్పులపై విద్యార్థులకు అవగాహన కల్పించేది శిశు మందిర్.విద్యార్థులు, యువతకు అవగాహన కల్పించకపోతే దేశానికి ఎంత నష్టం జరుగుతుందో బంగ్లాదేశ్ నిదర్శనం. రిజర్వేషన్ అనే అంశాన్ని తీసుకుని అక్కడి యువత, విద్యార్థులు అల్లకల్లోలం సృష్టించి యావత్ దేశాన్ని పూర్తిగా ప్రమాదంలోకి నెట్టేశారు. సంక్షోభంలో కూరుకుపోయేలా చేశారు. వాళ్ల డిమాండ్లు న్యాయమైందే కావచ్చు. వాళ్లను ఎవరు నడిపిస్తున్నారు? దీనివెనుక ఉన్న స్వార్ధ శక్తులేమిటి? వారి ప్రయోజనాలేమిటో ఆలోచించలేదు. దీనివల్ల యావత్ బంగ్లాదేశ్ నాశనమైంది. పూర్తి అవగాహన కల్పించడంలో విఫలమైనందునే ఈ దుస్థితి ఏర్పడింది. ఈ విషయంల్ మన దేశ యువత కూడా జాగ్రుతం కావాలని కోరుతున్నా..తెలంగాణలో నక్సల్ భావజాలమున్న వాళ్ల ప్రమేయంతో విద్యా వ్యవస్థను నాశనమయ్యే దుస్థితి ఏర్పడింది.మన దేశ చరిత్ర, సంస్కృతిని మరుగునపడే ప్రమాదముంది. ఇది ఏ మాత్రం మంచిది కాదు. దేశానికి, సమాజానికి మంచి జరిగేలా విద్యా వ్యవస్థలో మార్పులు చేయాల్సిన అవసరం ఉంది. తమ రాజకీయ లబ్ది కోసం నక్సల్స్ భావజాలాన్ని, మార్క్స్, మావో భావజాలాన్ని, స్వార్ధ ప్రయోజనాలను పాఠ్యాంశాలు పొందుపర్చాలని కొంతమంది విర్రవీగుతున్నారు. అలాంటి వారిపట్ల జాగ్రుతం కావడంతోపాటు నేటి విద్యార్థులు, తల్లిదండ్రులు, శిశు మందిర్ లో చదివిన విద్యార్థులంతా పాలకులకు తగిన గుణపాఠం చెప్పాలి అని ఆయన అన్నారు.

## ఆత్మీయ అనుబంధానికి ప్రతీక..



రాఖీ పౌర్ణమి రోజున సోదరి కట్టే రక్షలో అసాధారణ శక్తి ఉందని ప్రజల ప్రగాఢ విశ్వాసం. అందుకే దీనిని రక్తసంబంధీకులే కాకుండా ఆత్మీయుల అనుబంధానికి పరస్పర సహకారానికి చిహ్నంగా కూడా ఈ పండుగను జరుపుకుంటారు. ఈ రోజున అక్కా చెల్లెళ్లు తమ అన్న తమ్ముళ్లు మహెూన్నత శిఖరాలకు ఎదగాలని సుఖ సంతోషాలతో ఉండాలని దీవిస్తూ రక్ష కడతారు. సాంప్రదాయం ప్రకారం ఆడపడుచులు ఉదయాన్నే లేచి ఇంటిని శుభ్రపరచుకొని కొత్త బట్టలు కట్టుకొని రాఖీలను పూజించి పుట్టింటికి వెళ్లి మధ్యాహ్న సమయంలో రాఖీలు కట్టాలని గర్గుడు అనే మహర్షి ఉద్భోదించాడు.

### పురాణ కథలు..

శ్రీకృష్ణుని మేనత్త కొడుకు శిశుపాలుడు వంద తప్పులు చేసిన తర్వాత శ్రీకృష్ణుడు పట్టరాని కోపంతో తన విష్ణు చక్రాన్ని శిశు పాలునిపై ప్రయోగించి తలను నరికి వేస్తాడు. ఆ సమయంలో శ్రీకృష్ణుని వేలికి గాయమవుతుంది. పరివారమంతా అటు ఇటు వెతుకుతుండగా అప్పుడు ద్రౌపది తన పట్టు చీరను చింపి శ్రీకృష్ణుని వేలికి రక్ష కడుతుంది. నాకు రక్ష కట్టావు కాబట్టి నీకు కష్టం వస్తే నిన్ను నేను కాపాడుతానని మాట ఇచ్చాడు. అందుకే ద్రౌపది వస్త్రాపహరణ సమయంలో ద్రౌపదికి రక్షణగా నిలిచాడు శ్రీకృష్ణుడు. ఈ సంఘటనే రక్షాబంధన్ పండుగకు ఆధారమైంది. ఇదే కాక దేవదానవ యుద్ధంలో భయపడి అమరావతిలో తలదాచుకున్నాడు ఇంద్రుడు. ఇంద్రుని భార్య శచీదేవి శివపార్వతులను, లక్ష్మీనారాయణులను పూజించి ఆ రక్ష తెచ్చి ఇంద్రుని చేతికి కట్టింది. ఇంద్రుడు యుద్ధంలో గెలిచి త్రిలోకాధిపత్యాన్ని పొందాడు. అప్పటినుండి అందరికీ రక్ష పైన ఇంకా ఎక్కువ నమ్మకం ఏర్పడింది. గ్రీకు రాజు అలెగ్జాండర్ పురుషోత్తమునిపై దండెత్తగా తన ధైర్య సాహసాలను గుర్తించిన అలెగ్జాండర్ భార్య రుక్సానా తన భర్త క్షేమం కోరి పురుషోత్తముని శరణు వేడి రాఖీ కడుతుంది. రుక్సానాను సోదరిగా భావించిన పురుషోత్తముడు అలెగ్జాండర్ ఓడిపోయినా అతన్ని చంపకుండా వదిలేశాడు.

### అందరి మధ్య సఖ్యత ఏర్పడటానికి..

పూర్వకాలంలో వివిధ రకాల యుద్ధాలు ఎక్కువగా జరుగుతుండేవి అందుకే స్త్రీలు వీరులైన యోధులను గుర్తించి వారికి రక్ష కట్టి వారు చూపే సోదర భావంతో రక్షణ పొందేవారు. శ్రీరామునికి శాంత, శ్రీకృష్ణునికి సుభద్ర, దైవిక చెల్లెలు ద్రౌపతి, ఇలా పురాణాల్లో మనకు కనిపిస్తారు. శివపార్వతులు, రాధాకృష్ణులు, లక్ష్మీనారాయణలు భార్యాభర్తల ప్రేమకు ప్రేయసి ప్రియుల బంధానికి ఎంత విలువనిచ్చారో మన ఋషులు అంతే గొప్పతనాన్ని అన్నాచెల్లెళ్ల అనుబంధానికి కూడా ఆపాదించారు. అన్నాచెల్లెళ్ల అపురూప బంధానికి ప్రత్యేకంగా నిలిచిన రక్షాబంధన్‌ను దేశవ్యాప్తంగా ఎంతో అంగరంగ వైభవంగా జరుపుకుంటారు. ఏమైనా పొరపొచ్చాలు ఉన్నట్లయితే ఈ పండగ ద్వారా అన్ని తేటతెల్లమైపోతాయి. అందరి మధ్య సఖ్యత ఏర్పడడానికి ఐక్యతకు మంచి వారధి ఈ రక్షాబంధన్.

## స్తూపం చేసిన హృదయావిష్కరణ



తెలంగాణలో చారిత్రక నిర్మాణమై నిలిచి, పేల్చివేయబడి శిథిలమైన స్తూపం వద్ద ప్రజాయుద్ధ నౌక గద్దర్ సంస్మరణ సభ ఇటీవల పాత కరీంనగర్ ప్రస్తుత సిద్దిపేట జిల్లాలో ఉన్న హుస్నాబాద్‌లో జరిగింది. మూడు దశాబ్దాల క్రితం విప్లవకారుల స్మృతిలో నిర్మించిన స్తూప ఆవిష్కరణలో పాల్గొన్న గద్దర్‌ను అక్కడే స్మరించుకోవడం సబబని భావించిన నిర్వహణ కమిటీ చొరవ చేసి సభను శిథిలమైన స్తూపం వద్ద ఘనంగా జరిపింది. ఇందుకు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కంపచెట్లతో పడావు పడిన ప్రాంతాన్ని దశాబ్దాల కాలం తర్వాత శుభ్రం చేసి మరీ సభ నిర్వహించడం ప్రాధాన్యత సంతరించుకుంది. అమరుల త్యాగాలు ఎప్పుడు గుబాళిస్తూనే ఉంటాయి. త్యాగాల నిలువెత్తు సాక్షాలుగా స్తూపాల రూపంలో ప్రేరణ ఇస్తూనే ఉంటాయి. పోరాట, ఉద్యమ స్ఫూర్తిని ప్రజలలో, పల్లెలలో సజీవంగా చాటుతూనే ఉంటాయి. వారి త్యాగాల పోరాట స్ఫూర్తిని గుండెలలో నింపుతూనే ఉంటాయి. చెరిపివేయలేని చరిత్రకు సాక్ష్యాలుగా ప్రేరణ కలిగిస్తుంటాయి. అలాంటి వాటిలో అత్యంత ఖ్యాతి పొందినది హుస్నాబాద్ అమరుల స్తూపం. చైనాలోని తీయనాన్మెన్ స్క్వేర్‌లో నిర్మించిన స్తూపం తర్వాత ఆసియా ఖండంలో నిర్మించిన అతి పెద్ద రెండవ స్తూపం హుస్నాబాద్‌లో నిర్మించిన విప్లవ అమరుల స్తూపం. 1989 నుండి ఏడాది పాటు పీపుల్స్ వార్ పార్టీ సానుభూతిపరులు, మిలిటెంట్లు రైతు కూలీలు పైసా పైసా పోగేసి నిర్మించిన స్తూపం ఇది. ఆసియా ఖండంలోనే అతిపెద్ద రెండవ స్తూపంగా 88 అడుగుల ఎత్తులో అత్యంత ప్రతిష్టాత్మకంగా వేలాది మంది శ్రమదానంతో, ప్రేమగా నిర్మించుకున్న స్తూపం.

### కూలిన స్తూపం వద్ద భావోద్వేగాలు..

స్తూప నిర్మాణం జరిగి నేటికి 33 ఏళ్లు. కొద్ది కాలంలోనే గ్రీన్ టైగర్స్ పేరుతో స్తూపాన్ని డైనమెట్లతో పేల్చివేశారు. ఆ శిథిలాలు మాత్రం పోరాట వీరుల త్యాగాలను గుర్తు చేస్తూనే ఉంటాయి. నాటి ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి పీపుల్స్ వార్ పార్టీకి కాస్త స్వేచ్ఛా కాలం ప్రకటించడంతో, కరీంనగర్ పీపుల్స్ వార్ పార్టీ జిల్లా కార్యదర్శి సందె రాజమౌళి పర్యవేక్షణలో హుస్నాబాద్ స్తూప నిర్మాణం జరిగింది. అంతర్జాతీయ ఖ్యాతిని తెచ్చిపెట్టి, పలు చర్చలకు వీలు కల్పించిన ఈ స్తూపాన్ని అమరుడు పులి రాములు తండ్రి పులి మల్లయ్య ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రజా గాయకుడు గద్దర్, విప్లవ కవి వరవరరావు, పౌర హక్కుల నేత బాలగోపాల్ వంటి ప్రముఖులు, జననాట్యమండలి నుంచి సంజీవ్, దప్పు రమేష్, దివాకర్, వంగపండు, రాజనర్సింహ లాంటి కళాకారులు ఎందరో ఉద్యమకారులు, అమరుల బంధుమిత్రులు, ప్రముఖులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు. ఇప్పటికీ ప్రజల గుండెల్లో ఆ స్మరణ అజరామరంగా కదలాడుతూనే ఉన్నది. కూలిన శిథిలాల మధ్యకు వెళ్లిన అమరుల, బంధుమిత్రుల, కుటుంబ సభ్యులను పోగొట్టుకున్న ప్రజల భావోద్వేగంతో కూడిన ఆందోళన వారి ముఖాల్లో ప్రస్ఫుటంగా ఇప్పటికీ కనిపిస్తూనే ఉంది.

### స్తూపం వద్దే సంస్మరణ సభ

ఆగస్టు ఆరో తారీఖున గద్దర్ సంస్మరణ సభ ఈ స్తూపం వద్దనే జరపడం విశేష ప్రాధాన్యతను సంతరించుకుంది. గద్దర్ వర్ధంతి సభ నిర్వాహణకు అధ్యక్షులుగా కవ్వ లక్ష్మారెడ్డి, కన్వీనర్‌గా మేకల వీరన్న యాదవ్‌లతో కమిటీ ఏర్పడి హుస్నాబాద్ స్తూపం వద్ద పెరిగిన కంపచెట్లను తొలగించి, సమాంతరంగా చదును చేసి, పూర్తిగా శుభ్రం చేసి అక్కడే వర్ధంతి ఘనంగా నిర్వహించారు. మట్టిలో కూరుకుపోయిన క్వింటాళ్ల బరువున్న సుత్తి కొడవలి కి ఎర్ర రంగు వేసి నిలబెట్టారు. అనేక ఆటంకాలు, తొలగని భయాందోళన మధ్య సభా వేదిక ఏర్పాటు చేసి గద్దర్ సంస్మరణ సభను, అమరుల సంస్మరణ సభలా నిర్వహించారు. అమరుల స్తూప శిథిలాల దగ్గర నిర్వహించిన ఈ సభకు అమరుల కుటుంబ సభ్యులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి తమ జ్ఞాపకాలను తలపోసుకున్నారు. కూల్చిన స్తూపాన్ని తిరిగి నిర్మించాలని సభకు వచ్చిన ప్రజలు మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతి పత్రాలు అందజేశారు. దశాబ్దాల కాలం పాటు, కంపచెట్ల మధ్య కనిపించకుండా ఉండిపోయిన స్మారక స్తూపం జ్ఞాపకాలు, రూపాన్ని ప్రజలు చూసి ఉద్విగ్నతకు లోనయ్యారు. జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఫోటోలు దిగారు. సెల్ఫీలు తీసుకున్నారు. త్యాగ మూర్తులను మదిలో తలచుకుని కంటతడి పెట్టుకున్నారు. అయినా, వారి ముఖాల్లో ఏదో తెలియని ఆనందం తొణికిసలాడింది. కమ్యూనిస్టు పార్టీలు, విప్లవ పార్టీలు తమ ఉద్యమాల్లో, పోరాటాలలో అమరుల స్మృత్యర్థం స్తూపాలు నిర్మించడం ఆనవాయితీ. ప్రజల హక్కుల కోసం, వనరుల రక్షణ కోసం, స్వేచ్ఛ స్వతంత్రాల కోసం, దోపిడీ పీడనలకు వ్యతిరేక పోరాటంలో అసువులు బాసిన వారి గుర్తులే స్తూపాలు.

### అమరుల స్వప్నాలు.. చెరగని సత్యాలు

తెలంగాణ సాయుధ పోరాట కాలంలో తెలంగాణలో నిర్మించిన స్తూపాలు గ్రామగ్రామాన దర్శనమిస్తూనే ఉంటాయి. నక్సల్‌బరి ఉద్యమం ఒరవడిలో పీపుల్స్ వార్ (మావోయిస్టు పార్టీ), జనశక్తి పార్టీలు వారు పని చేసిన ప్రాంతాలలో వేలాది స్తూపాలు నిర్మించడం చూస్తూనే ఉన్నాం. ఇది కేవలం తెలంగాణకే పరిమితం కాదు. ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిస్టు పార్టీలు స్తూపనిర్మాణ సాంప్రదాయాన్ని పాటిస్తూనే ఉన్నాయి. ఇది తెలంగాణకే పరిమితం కాకుండా దేశంలోని పలు ప్రాంతాల్లో మావోయిస్టులు, ఆదివాసీలు వేలాది స్తూపాలు నిర్మిస్తూనే వచ్చారు. అమరుల త్యాగాల గుర్తులను చెరిపేయడం కోసమే పాలకులు వాటిని కూల్చివేయడం కూడా జరుగుతూనే ఉంది. కాకపోతే పీడిత ప్రజలతో పెనవేసుకుపోయిన వారి బాంధవ్యాలు మాత్రం జనం గుండెల్లో స్ఫూర్తిని రగిలిస్తూనే ఉన్నాయి. చెరిపేస్తే చెరగని సత్యాలుగా అమరుల స్వప్నాలు మేలుకొలుపుతూనే ఉంటాయి. ప్రజలే చరిత్ర నిర్మాతలని రుజువు చేస్తున్నాయి.

